


7



8

బైబిల్ మిషన్ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు
మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్ కిరణ్

గణతంత్ర వేడుకలకు సిద్ధం

ముస్తాబైన పోలీసు పరేడ్ గ్రౌండ్



పోలీసు పరేడ్‌గ్రౌండ్స్‌లో గణతంత్ర ఏర్పాట్లను పరిశీలించి సూచనలిస్తున్న కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ

గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలకు అధికార యంత్రాంగం విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. వేడుకల్లో భాగంగా పరేడ్, శకటాల ప్రదర్శన, స్టాల్స్ సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల ప్రదానం తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం జరిగే ఈ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం కలెక్టర్ నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ భార్గవ్‌తేజతో కలిసి పరిశీలించారు. గ్రౌండ్‌లోని వేదిక, స్టాల్స్, గ్యాలరీలను పరిశీలించి సూచనలు అందించారు. అధికారులు ఉదయం 8 గంటల లోపు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో షేక్ ఖాజావలి, ఆర్డీవో శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో జ్యోతిబసు, డ్వామా పీడీ శంకర్, డీటీసీ సీతారామిరెడ్డి, డీఆర్డీఏ పీడీ ఉమాదేవి, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కోమలి పద్మ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రిహార్సల్స్ పరిశీలించిన ఎస్పీ

గణతంత్ర వేడుకల రిహార్సల్స్ శనివారం పరేడ్ గ్రౌండ్‌లో జరిగాయి. ఏఆర్ ఏఎస్పీ హనుమంతు ఆధ్వర్యంలో రిహార్సల్స్ నిర్వహించగా ఎస్పీ సతీష్ కుమార్ పరిశీలించారు. ఏఆర్‌డీఎస్పీ ఏడుకొండలరెడ్డి పర్యవేక్షణలో రిహార్సల్స్ నిర్వహించారు. రిహార్సల్స్‌లో ఎస్పీ జాతీయ పతాకం ఎగురవేయగా పరేడ్ కమాండర్ రామకృష్ణరెడ్డి ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ బలగాలు, స్కౌట్స్ విభాగాలు పరేడ్ మార్చింగ్ నిర్వహించాయి.

పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్



ఓటు వజ్రాయుధం

- అందరూ ఆ హక్కు వినియోగించుకోవాలి
- జాతీయ ఓటర్ల దినోత్సవంలో కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఓటు అనేది ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని కలెక్టర్, ఎన్నికల అధికారి నాగలక్ష్మి తెలిపారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఓటరు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని బలపరచాలన్నారు. 75 సంవత్సరాలుగా ఎన్నికల విధానంలో ఎన్నో మార్పులను ఎన్నికల కమిషన్ తీసుకువచ్చిందన్నారు. నేతలను చెయ్యెత్తి ఎన్నుకునే దగ్గర నుంచి ఈవీఎంల ద్వారా ఓటు వేసే వరకు మార్పులు వచ్చాయన్నారు. డబ్బు, ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు వేయడం మన నుంచే ప్రారంభమయ్యేట్లు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి పార్థసారథి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకుని తప్పక ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. డబ్బు ప్రలోభాలకు గురికాకుండా బాధ్యతగా ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని, భారత పౌరుడిగా అది మన బాధ్యత అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ యువ ఓటర్లు ఓటు హక్కును సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కొత్తగా ఓటరుగా నమోదైన యువతకు ఎపిక్ కార్డులు అందించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యా సంస్థల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీలు, వ్యాసరచన, డ్రాయింగ్, స్లోగన్స్, క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఎన్నికల విధుల్లో ప్రతిభ చూపిన ఆర్డీవో శ్రీనివాసరావు, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, నగేష్‌లతో పాటు ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలను సత్కరించారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు సభికులను అలరించాయి. కార్యక్రమంలో డీఆర్వో షేక్ ఖాజావలి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఓబులేశు, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, మైనారిటీ కార్పొరేషన్ ఈడీ ప్రేమ్ కుమారి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి వీరాచారి, టీడీపీ ప్రతినిధులు కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్ పాల్గొన్నారు.



విద్యార్థికి సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న జిల్లా జడ్జి పార్థసారథి, పక్కన కలెక్టర్ నాగలక్ష్మి

మిర్చికి.. నల్లతామర

- తెగుళ్లతో రైతుల విలవిల
- రోజు మార్చి రోజు మందుల పిచికారి
- ఎకరాకు రూ.1.50 లక్షల వరకు వ్యయం
- భారీగా దిగుబడులు తగ్గుతాయని ఆందోళన



నల్ల తామర సోకిన మిరప మొక్క

నల్ల తామర.. మిర్చి పంటను వీడటంలేదు. ఈ ఏడు కూడా పురుగు పూత దశలోనే ఆశించింది. నల్ల తామర పురుగు మిరప రైతులను నలిపేస్తోంది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో నల్లతామర ఉధృతంగా ఉంది. నల్ల తామరతో పాటు నల్ల, తెల్ల, పచ్చ నల్లి, ఆకు ముడత తెగుళ్లు మిర్చి పంటకు సోకాయి. నల్ల తామర వల్ల పూతతో పాటు కాయలు రాలిపో తున్నాయి. మొక్కలు ఎండిపోతున్నాయి. నల్ల తామరకు తోడు తెగుళ్ల నుంచి పంటను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. పురుగు మందుల కోసం ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు రైతులు ప్రత్యేకంగా ఖర్చు చేస్తున్నారు. పంటను కాపాడు కోవడానికి రోజు మార్చి రోజు మందులు పిచికారి చేయాల్సి వస్తోంది. మందులు పిచికారి చేస్తున్నా ఫలితం ఉండటం లేదని రైతుల వాపోతున్నారు. తెగుళ్లు పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడులు కూడా తిరిగిరావని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఈ ఏడు పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 1,66,768 ఎకరాల్లో మిరప పంట సాగైంది. పల్నాడు జిల్లాలో 1,02,881 ఎకరాల్లో, బాపట్ల జిల్లాలో 25,337 ఎకరాలు, గుంటూరు జిల్లాలో 38,550 ఎకరాల్లో మిరప సాగు చేశారు. తేజ, వండర్‌హాట్, చపాటా వంటి రకాలను ఎక్కువగా సాగు చేశారు. పంట పూత, కాపు దశలో తెగుళ్ల బెడద మొదలైంది.

మందులు.. సూచనలు లేవు

మిర్చి పంటకు ఆశించే తెగుళ్ల నివారణకు నిర్దిష్ట పురుగు మందులు లేవు. దీంతో ఇతర పంటలకు వాడే మందులనే తప్పనిసరి పరిస్థితుల్లో వాడుతున్నారు. పంట యాజమాన్య పద్ధతులు, పురుగు మందులు వినియోగంపై రైతులుకు అధికారులు సూచించడంలేదు. దీంతో ప్రైవేట్ కంపెనీలు లాభాల కోసం అనేక రకాల పురుగు మందులను సిఫార్సు చేస్తున్నాయి. వాటిని వాడి రైతులు మరింతగా నష్టపోతున్నారు.

కొన్ని చోట్ల ఆకుముడత, మచ్చ తెగుళ్లతో మొక్కల్లో ఎదుగుదల లేదు. కాయ దశలో వైరస్, నల్ల, పచ్చ, తెల్ల నల్లి సోకడం తో కాయ ఎండి రాలిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మొక్కలు వేసిన మొదల్లో ఆకుముడత వైరస్ వాహకంగా ఉండే తెల్లదోమ, ఆ తదుపరి నల్ల తామర, వైరస్ వల్ల దిగుబడి గణనీయంగా తగ్గుతోందని రైతులు తెలి పారు. పంట ను తెగుళ్ల మింగేస్తుం డటంతో రైతు లు కన్నీటి పర్యంతమవుతున్నారు. పొడి వాతావరణం వల్ల ప్రస్తుతం నల్ల తామర పురుగు ఉధృతి పెరుగుతున్నది.

ధర లేక దిగాలు..

తెగుళ్లను అధిగమించి పండించిన మిరపకు మార్కెట్‌లో ధర లేదు. దీంతో రైతులు దిగాలు పడ్డారు. ధర తగ్గడంతో పాటు కొనుగోళ్లు జరగక పోవడంతో మిర్చి రైతులు సంక్షోభంలో చిక్కుకున్నారు. అప్పులు చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడంలేదు. తేజ రకం క్వింటాల్ ధర రూ.13 వేల లోపే ఉంది. గత సీజన్‌లో కల్లాల్లోనే తేజ రకం క్వింటాల్ రూ.19 వేల వరకు కొనుగోలు చేశారని రైతులు చెబుతున్నారు. మిర్చికి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

పురుగు నివారణ చర్యలు

నల్ల తామర మూడేళ్ల మిరప పంటను ఆశించి నష్ట పరుస్తోంది. వాతావరణం ఉష్ణోగ్రతలు 20 నుంచి 30 డిగ్రీలు ఉన్నప్పుడు దీని ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ పురుగులు ఆకుల కింద వైపు, పువ్వులలో ఎక్కువ సంఖ్యలో చేరతాయి. పత్రహరితం గీకడం, రసం పీల్చడంతో కణజాలం దెబ్బతింటోంది. దీంతో ఆకులు మాడిపోయి, పువ్వులు గోధుమ రంగులోకి మరి రాలిపోతాయి. కాయ తయారయ్యే దశలో పిల్ల పురుగులు ఎక్కువగా ఆశించి రసం పీలస్తాయి. కాయలు గట్టిగా, గిడస బారి ఇటుకరాయి రంగులోకి మారిపోతాయి. గుడ్లు.. లార్వా.. ప్యూపా.. తల్లి దశలో పురుగు నివారించడానికి ప్రత్యే కంగా చర్యలు తీసుకోవాలి.

- గుడ్డు దశలో ఆకు అడుగు భాగం తడిచేలా వేప నూనె పిచికారి చేయాలి. గుడ్లు పగలకుండా మురిగిపో తాయి.
- లార్వా దశలో గుడ్ల నుంచి పిగిలిన లార్వా మొక్క కింద నేలపై ప డుతుంది. మొక్క మొదళ్లలో వేప పిండి వేసుకుని నివారించ వచ్చు.
- ప్యూపా దశ నెల ఉంటుంది. ఈ సమయంలో వేప పిండి లేదా వేప నూనె మొక్క మొదళ్లలో వేసుకుని నివారించవచ్చు.
- ప్యూపా దశ నుంచి రెక్కలు వచ్చిన తల్లి పురుగు నెల నుంచి మొక్క మీదకు ఎగిరే దశలో ఎకరాకు సుమారు 20 నీలి రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలి. పురుగులు నీలి రంగుకు ఆకర్షితమై జిగురు అట్టలకు అంటుకుని చనిపోతాయి.

మార్చి మార్చి పిచికారి చేయాలి

నాలుగు దశల్లో నివారణ చర్యల అనంతరం చివరిగా పురుగు మందులను పిచికారి చేసుకోవాలి. తొలుత తక్కువ సామర్థ్యంతో ప్రారంభించి ఎక్కువ పవర్ ఉన్న పురుగు మందులను పిచికారి చేసుకోవాలి. ఆ మందులను కూడా మార్చి మార్చి పిచికారి చేసుకోవాలి. డైమీథోయేట్ లీటర్ నీటికి రెండు ఎంఎల్ కలిపి పిచికారి చేయాలి. ఫిప్రొనిల్ లీటరుకు 2 ఎంఎల్, ఫిప్రొనిల్ + ఇమిడా క్లోప్రిడ్ లీటరుకు రెండు ఎంఎల్, బ్రోప్లానిలైడ్ ఎకరాకు 32 ఎంఎల్, ఫ్లూక్స మెటమైడ్ ఎకరాకు 160 ఎంల్ పిచికారి చేయాలి.

- సీహెచ్‌వీ రమణారెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి, పల్నాడు



నల్ల తామర సోకిన మిరప పంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి రమణారెడ్డి



తెగుళ్లతో ఎండిన మిరప మొక్కలు

మిరప పొలంలో ఏర్పాటు చేసిన బంక అట్టకు నల్లి పురుగులు

- ఎక్కడ ఉంటారో.. ఏమిచేస్తారో తెలియడం లేదు
- సచివాలయం సిబ్బందిపై ఎంపీడీవోల ఫిర్యాదులు
- తహసీల్దార్లు చెప్పిందే కలెక్టర్లు చేస్తున్నారని ఆరోపణ
- శిక్షణా కార్యక్రమంలో గళమెత్తిన మండల అభివృద్ధి అధికారులు

మమ్మల్ని లెక్క చేయడం లేదు

గుంటూరు సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): 'మమ్మల్ని అసలు లెక్క చేయడం లేదు. ఎనర్జీ అసిస్టెంట్.. సర్వేయర్.. వాళ్లొక ప్రత్యేకమైన వారిలా ప్రవర్తిస్తారు. అసలు వారెక్కడ ఉంటారో.. ఏమి చేస్తారో తెలియదు. సర్వేల్లో ఎవరెవరు వెనుక బడి ఉన్నారో ఆధారాలతో చూపిస్తా ఉంటే కలెక్టర్లు మేము చెప్పింది పట్టించుకోరు. తహసీల్దార్లు ఏది చెబితే అదే వాళ్లు(కలెక్టర్లు) వింటున్నారు. చేస్తున్నారు. మా బాధలు ఎన్నని చెప్పాలి..' అంటూ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎంపీడీవో(మండల అభివృద్ధి అధికారులు)లు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉమ్మడి జిల్లాలోని ఎంపీడీవోలకు శిక్షణా కార్యక్రమం జరిగింది. సీఈవో జ్యోతిబసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా పాల్గొని ప్రసంగించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలే కలెక్టర్లని ఆమె చెప్పారు. ఎమ్మెల్యేల ఒత్తిడి ఉందని జడ్పీ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నా కొందరు అధికారులు చూస్తూ కూర్చుంటున్నారన్నారు. కాకుమాను మండలంలో తీర్మానప్రతులను చించి కొత్త వాటిని చేర్చారంటే దానికి ఎవరిని బాధ్యులను చేయాలని ప్రశ్నించారు. ప్రొటోకాల్ వ్యవహారంలో మూడేళ్లుగా పోరాటం జరుగుతూనే ఉందన్నారు. చివరకు జిల్లా పరిషత్ నిధులు ఇచ్చినా చైర్‌పర్సన్ పేరు లేకుండా శిలాఫలకం తయారు చేస్తుంటే ఎంపీడీవోలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఏమి జరిగిందో.. ఇప్పుడు అదే జరుగుతుందన్నారు. ఎంపీడీవో ఉమా దేవి మాట్లాడుతూ ఏ సందర్భంలో ఎవరి పేర్లు శిలాఫలకంపై వేయాలన్న అంశంపై ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నాయని, కొందరు ఏఈలే గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. జీవో ప్రకారం శిలాఫలకంపై అధికారులు, కాంట్రాక్టర్ల పేర్లు వేయించాల్సిన పనిలేదన్నారు. ప్రొటోకాల్ ప్రకారం పేర్లు వేయించడానికి తాము యుద్ధం చెయ్యాల్సి వస్తుందని నూజెండ్ల, తాడికొండ ఎంపీడీవోలు తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం డీఈలతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. కొందరు ఏఈలే ప్రొటోకాల్ వ్యవహారంలో ఎమ్మెల్యేలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. జడ్పీ నుంచి మండలాలకు వస్తున్న నిధుల వివరాలు తమకు రావడం లేదని రాజుపాలెం ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. ఏఈల దయాదాక్షిణ్యాలపై నిధుల సమాచారం మండల పరిషత్‌కు చేరుతుందన్నారు. నిధులు ఎక్కడ కేటాయించాలో నిర్ణయించాల్సింది మండల పరిషత్ పాలకవర్గం అయితే.. ఏఈల అత్యుత్సాహం వల్ల ఆ పని ఎమ్మెల్యేలు చేస్తున్నారని పలువురు ధ్వజమెత్తారు. నిధులు జడ్పీ నుంచి తీసుకున్నా ఫొటోలు మాత్రం ఎంపీ, ఎమ్మెల్యేలవి పెద్దవిగా వేస్తున్నారన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో కన్వీనర్‌గా ఏర్పాటు చేసిన జడ్పీ ఆస్తుల పరిరక్షణ కమిటీ సమావేశం ఎక్కడా జరగడం లేదని, ఆ సమావేశాలు ఎప్పుడు ఏర్పాటు చేశారో చెప్పాలని చైర్‌పర్సన్ ఎంపీడీవోలను ప్రశ్నించారు. మండలపరిషత్ కార్యాలయాల్లో ప్రభుత్వం చెప్పినట్లుగా ఈ-ఆఫీసు తప్పనిసరిగా అమలు చేయాలని సీఈవో తెలిపారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. సమా వేశంలో డిప్యూటీ సీఈవో కృష్ణ పాల్గొన్నారు.

మండల స్థాయిలో ఎంపీడీవోలే కలెక్టర్లు : జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా



మాట్లాడుతున్న జడ్పీ చైర్ పర్సన్ క్రిస్టీనా

మేయర్ కోటకు

బీటలు

- టీడీపీ వశం కానున్న నగర పాలక సంస్థ
- ఇప్పటికే మ్యాజిక్ ఫిగర్‌కు దగ్గరలో కూటమి
- చక్రం తిప్పుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని
- తొలుత 10కాగా.. ఇప్పటికి 27కి చేరిన కార్పొరేటర్ల బలం
- టీడీపీ కండువా కప్పుకున్న 40, 31వ డివిజన్ల కార్పొరేటర్లు

గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సాధారణ ఎన్నికలకు ముందు నగర పాలక సంస్థలో టీడీపీ కార్పొరేటర్లు 8, జనసేనకు ఇద్దరు. ఎన్నికలకు ముందు కొందరు.. ఆ తర్వాత మరికొందరు.. తాజాగా మరో ఇద్దరు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ, జనసేన పార్టీల కండువా కప్పుకున్నారు. మరి కొందరు వైసీపీ కార్పొరేటర్లు కూడా పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు కూటమి నేతలు పావులు కదుపుతున్నారు. మనోహర్‌నాయుడును ఆ పీఠం నుంచి దించేందుకు కూటమి నాయకులు చేస్తున్న వ్యూహరచనలు ఫలించే దిశగా అడుగులు పడుతున్నాయి. శనివారం ఇద్దరు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరడంతో టీడీపీ బలం మరింతగా పెరిగి మ్యాజిక్ ఫిగర్‌కు దగ్గరకొచ్చింది. తన లోక్‌సభ స్థానం పరిధిలోని నగరపాలక సంస్థపై టీడీపీ జెండా ఎగురవేయాలనే ఆలోచనలో ఉన్న పెమ్మసాని సూచన మేరకు టీడీపీ ఎమ్మెల్యేలు మాధవి, రామాంజనేయులు, నసీర్‌అహ్మద్‌లు అడుగులు వేస్తున్నారు. వైసీపీకి అండగా ఉండే సామాజికవర్గ కార్పొరేటర్లు కూడా కూటమి పక్షాన చేరడంతో వైసీపీ నేతలు ఖంగుతింటున్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలో కూడా కూటమి సభ్యులే గెలుపొందేలా టీడీపీ నాయకులు చక్రం తిప్పారు. మేయర్ మనోహర్‌నాయుడు పదవీ కాలం మార్చి 18తో నాలుగేళ్ళు పూర్తికానున్నది. ఆ తర్వాత అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టి ఆయన్ను పదవి నుంచి తొలగించేందుకు కూటమి నేతలు వ్యూహాలు రచిస్తున్నారు.



ఎమ్మెల్యేలు రామాంజనేయులు, మాధవిల సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు సంతోష్, సాంబిరెడ్డి

సంఖ్యా బలం.. 8 నుంచి 35కి

నగర పాలక సంస్థ ఎన్నికల్లో టీడీపీకి కార్పొరేటర్ల సంఖ్య 8. జనసేన తరఫున ఇద్దరు మాత్రమే గెలుపొందారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు, ఆ తర్వాత వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ, జనసేనలో చేరారు. 57 మంది కార్పొరేటర్లలో 48వ డివిజన్ కార్పొరేటర్ తనుబుద్దు కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో 56 మందిలో కూటమిలో 17 మంది వైసీపీ కార్పొరేటర్లు చేరిపోయారు. మరో 8 మంది చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే కూటమి సంఖ్యా బలం 27కు చేరుకోగా వైసీపీలో 29 మంది కార్పొరేటర్లు మాత్రమే ఉన్నారు. రెండు రోజుల్లో కూటమి కార్పొరేటర్ల సంఖ్యా బలం 35కు చేరుకోనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

మేయర్‌కు త్వరలో గుణపాఠం : ఎమ్మెల్యేలు

గుంటూరు(తూర్పు): నగరపాలక సంస్థలో వైసీపీ కార్పొరేటర్లు ఒక్కొక్కరుగా పార్టీని వీడిపోతున్నారు. గార్డెన్స్‌లోని ఎంపీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యేలు గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు 40, 31వ డివిజన్ల కార్పొరేటర్లు వై.సాంబిరెడ్డి, అందుగుల సంతోష్‌లకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నగర అభివృద్ధికి పెమ్మసాని చేస్తున్న కృషిని చూసి వైసీపీ కార్పొరేటర్లు ఆకర్షితులై టీడీపీలోకి వస్తున్నారని ఎమ్మెల్యే మాధవి తెలిపారు. మేయర్, ఆయన చుట్టూ తిరిగే షాడోల పెత్తనంతో ప్రజలు విసిగి పోయారని అందుకే కార్పొరేటర్లు టీడీపీ వైపు చూస్తున్నారని రామాంజనేయులు తెలిపారు. కమిషనర్ పులి శ్రీనివాసులకు అండగా ఉన్నామన్నారు. చెప్పినట్లు కమిషనర్ వినలేదని ఆయనపై మేయర్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే మేయర్‌కు తగిన గుణ పాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సిత్మ పద్మజ, వేములపల్లి శ్రీరామ్‌ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, గింజుపల్లి వెంకటేశ్వ రరావు, కల్లూరి శ్రీనివాసరావు, మానం శ్రీనివాస్, దాసరి రమణ, పలకలూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అడహాక్ కమిటీ అధ్యక్షుడిగా బండి



నూతనంగా ఎంపికైన జిల్లా ఎంపీడీవోల సంఘం అడహాక్ కమిటీ

గుంటూరు సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంపీడీవోల సంఘం అడహాక్ కమిటీ అధ్యక్షుడిగా బండి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం ఈ ఎన్నిక జరిగింది. ఎన్నికలు జరిగే వరకు ఈ అడహాక్ కమిటీ ఉనికిలో ఉంటుందని నాయకులు ప్రకటించారు. కమిటీ సభ్యులుగా తొమ్మిది మంది ఎంపీడీవోలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు ఎంపీడీవోలు మాట్లాడుతూ వివిధ విభాగాలకు చెందిన పనులను ఎంపీడీవోలు పర్యవేక్షించాల్సి రావటంతో పని భారం పెరుగుతుందని అన్నారు. దీనివలన పంచాయతీరాజ్‌కు సంబంధించిన ముఖ్య విషయాలపై దృష్టి సారించడం సాధ్యం కావటం లేదన్నారు. తద్వారా మండల పరిపాలనకు ఆటంకం ఏర్పడుతుందని చెప్పారు. నూతనంగా ఎన్నుకున్న అడహాక్ కమిటీ ఉమ్మడి జిల్లాలోని ఎంపీడీవోల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు.

డిగ్రీ పరీక్షల షెడ్యూల్ విడుదల

పెదకాకాని, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ కోర్సుల్లో 4వ సెమిస్టర్ విద్యార్థులకు రెగ్యులర్, సప్లమెంటరీ లతోపాటు 4వ సెమిస్టర్‌లో వన్ టైం ఆపర్చునిటీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు సీఈ ఆలపాటి శివప్రసాదరావు తెలిపారు. ఫిబ్రవరి 20వ తేదీలోగా సంబంధిత విద్యార్థులు ఫీజులు చెల్లించాలన్నారు. రూ.100 అపరాధంతో ఫిబ్రవరి 24వ తేదీలోగా ఫీజు చెల్లించవచ్చన్నారు. థియరీ పరీక్షలు మార్చి 25వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని వివరించారు. ఫీజుల వివరాలు, పరీక్షల షెడ్యూల్ డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ. ఏఎన్‌యూ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చునని సీఈ తెలిపారు.

ఎంహెచ్‌ఆర్‌డీ ప్రాజెక్టు పరిశీలన

పెదకాకాని, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫిజిక్స్ విభాగంలో నిర్వహిస్తున్న ఎంహెచ్‌ఆర్‌డి ల్యాబ్‌ను పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం (పీఎఫ్ఎంఎస్)కు చెందిన ప్రతినిధులు నితీష్ కుమార్, దివ్యాన్స్ శనివారం సందర్శించారు. ఎం.హెచ్.ఆర్.డి ప్రాజెక్టులో భాగంగా నిధి స్కీమ్ కింద ఫిజిక్స్ విభాగం ఎంహెచ్‌ఆర్‌డి ల్యాబ్‌ను నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రిన్సిపాల్, ఇన్వెస్టిగేటర్, ఓఎస్‌డీ ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ఎన్. రవికుమార్ పీఎఫ్ఎంఎస్‌కి సంబంధించిన వివరాలను సభ్యులకు వివరించారు. పరిశోధనలు ఉత్తమ ఫలితాలు సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఎఫ్ఎంఎస్ ప్రతినిధులను ఉద్దేశించి ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య కె.గంగాధరరావు, ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ఎం.హెచ్.ఆర్.డి ప్రాజెక్టు విజయవంతంగా పూర్తి చేసేందుకు విశ్వవిద్యాలయం కూడా పూర్తి సహాయ, సహకారాలు అందిస్తుందని వివరించారు.

బైబిల్ మిషన్ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు

- నేటి నుంచి 29 వరకు నిర్వహణ
- సకల జనులకు సదుపాయాలు
- మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్ కిరణ్



మహోత్సవాల ముఖద్వారం

పెదకాకాని, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బైబిల్ మిషన్ 87వ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేసినట్లు బైబిల్ మిషన్ అధ్యక్షుడు, మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్ కిరణ్ శనివారం తెలిపారు. భక్తులకు సకల సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. మహోత్సవాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, బీహార్, పశ్చిమ బెంగాల్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు, సింగపూర్, మలేషియా, అమెరికా, దుబాయ్ దేశాల భక్తులు మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు.

మహోత్సవాల చరిత్ర

ఫాదర్ ఎం.దేవదాస్ జీవించి ఉన్న కాలంలో ప్రతి ఏడాది జనవరి 13, 14 తేదీల్లో గుంటూరు బేతేలు గృహ ఆవరణలో సభలు జరిగేవి. 1961 నుంచి కన్నా వారి తోటలోని క్రీస్తు దేవాలయ ఆవరణలో సభలు జరిగేవి. పెరుగుతున్న అసంఖ్యాక భక్తుల రద్దీతో గుంటూరు పరిధిలో పలు ప్రాంతంలో మహోత్సవాలు నిర్వహించారు. దాదాపు 1995 నుంచి నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. బైబిల్ మిషన్ అధ్యక్షుడు, పెదకాకాని స్వస్థిశాల నిర్వాహకులు రెవరెండ్. జె.శామ్యూల్ కిరణ్ 25 సంవత్సరాలుగా బైబిల్ మిషన్ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు.

భక్తులకు సకల సదుపాయాలు

మహోత్సవాల్లో పాల్గొనే భక్తులను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించారు. నిత్య అన్న సంతర్పణతోపాటు మంచినీటి సౌకర్యం, సాధారణ అవసరాలకు నీటిని ఏర్పాటు చేశారు. రోజువారి అవసరాలు తీర్చుకునేందుకు ప్రత్యేకం సదుపాయాలు అందుబాటులో ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పూర్తిస్థాయిలో పోలీస్ అధికారుల పర్యవేక్షణతోపాటు ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, వలంటరీలు కూడా భద్రత విధులు నిర్వహిస్తున్నారు. ప్రధాన కూడలి, సభా వేదికపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ, రైల్వే శాఖలవారు ప్రత్యేక రవాణా సదుపాయాలను కల్పించారు. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రత్యేకంగా కమిటీలను నియమించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- సీజీఎస్‌టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి



బురుజు సమీపంలోని పరిసరాలను శుభ్రం చేస్తున్న సీజీఎస్‌టీ గుంటూరు కమిషనరేట్ అధికారులు

కొండవీడుకోట (యడ్లపాడు), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీజీఎస్‌టీ గుంటూరు కమిషనర్ సాధు నరసింహారెడ్డి పిలుపు నిచ్చారు. స్వచ్ఛత.. పఖ్వాడా-2025 కార్యక్రమాల్లో భాగంగా సీజీఎస్‌టీ కమిషనరేట్ అధికారుల బృందం శనివారం కొండవీడుకోటలో స్వచ్ఛత.. ట్రెక్కింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. గుంటూరుకు చెందిన ట్రెక్కింగ్ కింగ్స్ , డెకాథ్లాన్ సంస్థలతో కలసి చుక్కలకొండ బురుజుపైకి ట్రెక్కింగ్ నిర్వహించి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బురుజు సమీపంలోని ప్లాస్టిక్ వ్యర్థాలు, పర్యావరణానికి హాని కలిగించే చెత్త చెదారాలను తొలగించారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ గుంటూరు కమిషనరేట్ పరిధిలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కమిషనరేట్ పరిధిలో పట్టుబడిన రూ.12.5 కోట్ల విలువైన గంజాయి, విదేశీ సిగరెట్లు, చైనీస్ వెల్లుల్లిని ఇటీవల దహనం చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సీజీఎస్‌టీ గుంటూరు కమిషనరేట్ పరిధిలోని సిబ్బంది, ట్రెక్కింగ్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నంబూరులో 4 రైళ్లకు తాత్కాలిక నిలుపుదల సౌకర్యం

గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బైబిల్ మిషన్ మహాసభల దృష్ట్యా నంబూరు రైల్వేస్టేషన్‌లో నాలుగు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు తాత్కాలికంగా నిలుపుదల సౌకర్యం కల్పిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. నంబరు 17282 నరసపూర్ - గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఉదయం 10.42కి నంబూరుకు వచ్చి 10.44కి బయలుదేరుతుంది. నంబరు 18281 గుంటూరు - నరసపూర్ రైలు సాయంత్రం 5.53కి నంబూరు వచ్చి 5.55కి బయలుదేరుతుంది. నంబరు 17016 సికింద్రాబాద్ - భువనేశ్వర్ విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 9.50కి వచ్చి 9.52కి, నంబరు 17015 భువనేశ్వర్ - సికింద్రాబాద్ విశాఖ ఎక్స్‌ప్రెస్ అర్ధరాత్రి దాటాక 12.30కి వచ్చి 12.32కి బయలుదేరుతుంది. అలానే ఒక అన్‌రిజర్వుడ్ రైలుని కూడా నడపబోతున్నామన్నారు. ఈ నెల 26వ తేదీన వేకువజామున 5.30 గంటలకు నంబరు 07223 కాకినాడ టౌన్ - గుంటూరు ప్యాసింజర్ రైలు బయలుదేరి మధ్యాహ్నం 12.50కి గుంటూరుకు చేరుకొంటుంది. నంబరు 07224 గుంటూరు - కాకినాడ టౌన్ ప్యాసింజర్ రైలు ఈ నెల 29వ తేదీన మధ్యాహ్నం 1.50కి బయలుదేరి రాత్రి 8.40కి కాకినాడటౌన్‌కు చేరుకొంటుందన్నారు.

ఓటుతో ప్రజాస్వామ్య పరిరక్షణ



యూనివర్సిటీ మెయిన్ గేట్ ఎదుట విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్

పెదకాకాని, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు కీలకపాత్ర పోషిస్తుందని ఏఎన్‌యూ ఇన్‌చార్జ్ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కె. గంగాధరరావు సూచించారు. శనివారం 75వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రోలర్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో ఓటు అవగాహన, ఓటు ప్రాధాన్యత, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు పాత్రపై విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహం వద్ద నుంచి వర్సిటీ ముఖద్వారం వరకు ర్యాలీ జరిగింది. ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థుల ర్యాలీని ఉద్దేశించి ఇన్‌చార్జ్ వీసీ గంగాధరరావు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, సీడీసీ డీన్ ఆచార్య వి.రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దివ్య తేజో మూర్తి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్ కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.జాన్సన్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీలారాణి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్య, అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.గోపికృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి, సీఎస్ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నిరూపమ, ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రవికుమార్, ఎన్‌సీసీ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ బి.బాలాజీ, ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

‘మధ్యవర్తిత్వం’తో మంచి ప్రయోజనాలు

- సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవచ్చు
- ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి

గుంటూరు(లీగల్), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వివాదాల పరిష్కారానికి ‘మధ్యవర్తిత్వం’ మంచి మార్గంగా రూపొందుతుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ రవినాథ్ తిల్హరి అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం గుంటూరు జింఖానా ఆడిటోరియంలో న్యాయవాదులకు ‘మధ్యవర్తిత్వం’ పై అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎం.బబిత అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జస్టిస్ తిల్హరి మాట్లాడుతూ సామాన్యుడికి కూడా సత్వర న్యాయం అందించటమే వ్యవస్థ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. కోర్టులో వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారంతో కోర్టులపై పని భారం తప్పుతుందనీ, తద్వారా న్యాయవ్యవస్థ మరింత సమర్థవంతంగా పని చేయవచ్చని అన్నారు. వాణిజ్య, వివాహ, కుటుంబ సంబంధమైన వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా సమర్థవంతంగా పరిష్కరించవచ్చని చెప్పారు. న్యాయవాదులు మధ్యవర్తిత్వంపై మెలకువలు నేర్చుకొని, తమ దగ్గరకు వచ్చే కక్షిదారులకు అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. మధ్యవర్తిత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని చెప్పారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఎం.బబిత మాట్లాడుతూ న్యాయవాదులకు మధ్యవర్తిత్వంపై నిపుణులచే శిక్షణ ఇప్పించి వారి నైపుణ్యాన్ని పెంచటం ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని 145 మండల లీగల్ సర్వీసెస్ కమిటీలు, 13 జిల్లా న్యాయ సేవాధికార సంస్థల నుంచి న్యాయవాదులు పాల్గొన్న కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్థసారథి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.మాలతి, న్యాయవాదులకు ఈ అంశంపై శిక్షణ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు మీడియేషన్ కమిటీ నియమించిన రిసోర్స్ పర్సన్‌లు రత్నతార, అరుణాచలం పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌కు స్వాగతం పలికిన భాష్యం ప్రవీణ్



మంత్రి లోకేశ్‌కు పూల బొకే అందిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌కు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పూల బొకే అందించి స్వాగతం పలికారు. మంత్రి లోకేశ్ దావోస్ పర్యటన ముగించుకొని గన్నవరం విమానాశ్రయానికి శనివారం తెల్లవారు జామున 2 గంటలకు వచ్చారు. లోకేశ్‌ను కలిసి బొకే అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవటంలో లోకేశ్ సఫలమయ్యారన్నారు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో నాలుగో స్థానం



విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న పుదుచ్చేరి విద్యాశాఖ మంత్రి నమఃశివాయ, స్పీకర్ సెల్వం

బాపట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): దక్షిణ భారత స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో బాపట్ల జిల్లాకు నాలుగో స్థానం లభించింది. జిల్లాలోని సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయురాలు కొల్లి మోహనాంజలి ఆధ్వర్యంలో విద్యార్థులు చదలవాడ సాయిరాం ధీరజ్, కుంచాల వెంకటేష్ రూపొందించిన మల్టీ పర్పస్ అగ్రికల్చర్ మిషన్ నాలుగో స్థానంలో నిలిచింది. వీరికి పుదుచ్చేరి విద్యాశాఖ మంత్రి నమఃశివాయ, స్పీకర్ సెల్వం బహుమతి అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. భవిష్యత్తులో మరెన్ని ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అభినందించిన వారిలో జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, డిప్యూటీ డీఈవో జి.వెంకటేశ్వర్లు, ఎ.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

మాచవరం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మాచవరంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మాచవరంకు చెందిన అట్ల వెంకటేష్(34) ఈ నెల 21న ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవటంతో కుటుంబ సభ్యులు వారి బంధువుల గ్రామాల్లో విచారించినా ఆచూకీ తెలియలేదు. వెంకటేష్ తల్లి కృష్ణమ్మ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే శనివారం ఉదయం పిన్నెల్లి వెళ్లే దారిలో ఉన్న నేల బావిలో నుంచి వాసన వస్తున్నట్టు పొలాలకు వెళ్లిన కూలీలు గమనించి ఇరుగు పొరుగు వారికి చెప్పారు. ఈ విషయం వెంకటేష్ కుటుంబ సభ్యులకు చేరటంతో వారు వచ్చి మృతదేహాన్ని గుర్తించారు. ఎస్ఐ సతీష్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

మందకృష్ణకు పద్మశ్రీ

మాదిగ జాతికి దక్కిన గౌరవం

గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం లభించటం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవంగా మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పద్మశ్రీ పురస్కారంనకు ఎంపికైన మందకృష్ణకు తాను శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

పురుగు మందు తాగి యువతి మృతి

దాచేపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ముత్యాలంపాడు గ్రామానికి చెందిన గుమ్మడి తేజశ్విని(17) పురుగు మందు తాగి శనివారం మృతి చెందింది. తేజశ్విని శుక్రవారం పురుగు మందు తాగగా గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మార్కెటింగ్ శాఖతోనే లైసెన్సు పునరుద్ధరణ

గుంటూరు సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం జరుగుతున్న లైసెన్సు పునరుద్ధరణ వ్యవహారంలో అగ్నిమాపక శాఖకు ఏవిధమైన సంబంధం లేదని జిల్లా కోల్డ్ స్టోరేజ్‌ల యజమానులు స్పష్టం చేశారు. లైసెన్సు పునరుద్ధరణకు సంబంధించి అన్ని విషయాలను మార్కెటింగ్ శాఖ చూస్తుందని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖకు చెందిన అధికారులతో సంబంధం లేకుండానే లైసెన్సులు పునరుద్ధరించేందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేశారని తెలిపారు. జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో జరిగిన తీర్మానానికి అనుగుణంగా లైసెన్స్‌లు పునరుద్ధరించేందుకు అఫిడవిట్ తీసుకుంటారని తెలిపారు.

బావిలో వృద్ధురాలి మృతదేహం

గురజాలటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బావిలో వృద్ధురాలి మృతదేహం లభ్యమైన సంఘటన గురజాలలో చోటుచేసుకుంది. కారంపూడి రోడ్డులోని యాక్సిస్ బ్యాంకు పక్కన నిరుపయోగంగా ఉన్న బావిలో నుంచి శనివారం దుర్వాసన వెదజల్లడంతో స్థానికులు వెళ్లి చూడగా వృద్ధురాలి మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం అందించగా సీఐ భాస్కర్, ఎస్ఐ వినోద్‌కుమార్ మృతదేహాన్ని వెలుపలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. మృతురాలు తంగెడ గ్రామానికి చెందిన మేదర సుందరమ్మ (80)గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆమెకు మతిస్థిమితం లేదనీ, తరచూ ఇంటి నుంచి వెళ్లి తిరిగి వస్తుండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. గత మంగళవారం వెళ్లి తిరిగి రాలేదని చెప్పారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.90
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	145.154.165
చికెన్ విత్ స్కిన్	280.00
చికెన్ స్కిన్ లెస్	290.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

విజ్ఞాన మందిరంలో బీసీ మంత్రులకు రేపు సత్కారం

గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావుల ఆధ్వర్యంలో ఈ నెల 27న ఉదయం పది గంటలకు స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో టీడీపీలోని బీసీ మంత్రులకు అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఆహ్వాన కమిటీ కన్వీనర్ గడ్డం శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు బీసీ మంత్రులకు సత్కార కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి టీడీపీలోని అన్ని కేడర్ల బీసీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.


విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తదితరులు

ఉత్తమ ఫలితాలు సాధించాలి: ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి):'తల దించి నన్ను చదువు.. నిన్ను తల ఎత్తుకునేలా చేస్తా' అన్న పుస్తకం పిలుపుని సవ్యంగా అర్థం చేసుకుని చక్కగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్సీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు లేళ్ళ అప్పిరెడ్డి విద్యార్థులకు పిలుపు నిచ్చారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్ఎస్‌సీ న్యూ మోడల్ టెస్ట్ పేపర్ - 2025 పుస్తకం ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక వేణుగోపాల్‌నగర్‌లోని మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లను అందజేశారు.

తారకరామానగర్ మెయిన్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి


తారకరామానగర్‌లో పర్యటిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు, పక్కన కార్పొరేటర్లు

గుంటూరు కార్పొరేషన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక తారకరామనగర్ మెయిన్ రోడ్ విస్తరణ పనులను పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో వేగంగా చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కమిషనర్ తారకరామ నగర్, ఎస్వీఎన్ కాలనీ, పెద్ద పలకలూరు రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పెద్ద పలకలూరులోని సత్య అపారుమెంట్ ప్రాంతాన్ని పరిశీలించి, స్థానికులతో మాట్లాడి పారిశుధ్య పనులు పూర్తి స్థాయిలో చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ని, డ్రైనేజి సమస్య, వీధి దీపాల సమస్యలు పరిష్కారానికి జీఎంసీ నుంచి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఈఈని ఆదేశించారు. పెద్దపలకలూరు చెరువుని పరిశీలించి, చెరువులో నీటి నిల్వకు, సదరు ప్రాంతంలో బోర్ వెల్ ఏర్పాటు చేసి స్థానిక ప్రాంతాల్లోకి సరఫరా చేయడానికి, చెరువు చుట్టూ జంగిల్ క్లియర్ చేయాలని డీఈఈని ఆదేశించారు. పర్యటనలో డీఈఈ శ్రీనివాస్, ఏసిపి రెహ్మాన్, కార్పొరేటర్లు వి.శ్రీరాం ప్రసాద్, బి.స్మిత పద్మజ, టీపీఎస్, టీపీబీఓలు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

నేడు కావలిలో ఉపకార వేతనాల పంపిణీ

● తులసీ సీడ్స్ గ్రూప్ ఎండీ తులసీ యోగీష్‌చంద్ర



గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ గుంటూరు', 'బలిజ కాపు సంక్షేమ సంఘం - కావలి ' వారి సం యుక్త ఆధ్వర్యంలో 19వ విద్యా ప్రతిభ పురస్కారాలలో భాగంగా చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 133 మంది పేద విద్యార్థులకు రూ. 4 లక్షల 48 వేల ఉపకార వేతనాలను పంపిణీ చేయనున్నట్లు తులసీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసీ యోగీష్‌చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకార వేతనాలకు అందించే మొత్తంలో రూ. 2 లక్షల 24వేలు తులసీ సీడ్స్ వారు కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ ద్వారా పేద విద్యార్థులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కావలిలో ఎమ్ఆర్‌వో కార్యాలయం ఎదురుగా ఉన్న లేక్ వ్యూ హోటల్‌లో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. తులసీ గ్రూపు సంస్థల చైర్మన్ తులసీ రామచంద్ర ప్రభు ముఖ్యఅతిథిగా హాజరై ఉపకార వేతనాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఆర్‌వీఆర్‌జేసీని సందర్శించిన టీసీఎస్ బృందం

గుంటూరు (విద్య) జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కంపెనీల అవసరాలకు అనుగుణంగా సాంకేతికతలో నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటూ విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారించాలని టీసీఎస్ వైస్ ప్రెసిడెంట్, టెక్నాలజీ,సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ బిజినెస్ యూనిట్ హెడ్ జయ రామకృష్ణ నూతలపాటి పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ కంపెనీ టీసీఎస్ ఉన్నత అధికారుల బృందం స్థానిక చౌడవరంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలను శనివారం సందర్శించింది.. ఈ సందర్భంగా వారు కళాశాలలోని విద్యా వసతి సౌకర్యాలను, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ను, కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంక్యూబేషన్ సెంటర్‌ను పరిశీలించారు. విద్యార్థుల ఆలోచనలతో ఇంక్యూబేషన్ సెంటర్‌లోని అత్యాధునిక యంత్ర సామగ్రి ద్వారా తయారవుతున్న ఉత్పత్తులను పరిశీలించి, నూతన ఆవిష్కరణలు జరుపుతున్న విద్యార్థి బృందాలను అభినందించారు. అనంతరం కళాశాల విద్యార్థులతో కలిసి కొంత సేపు చర్చా గోష్ఠి నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదోన్నతులు కల్పించండి

● ఎన్ ఎస్ పీ చీఫ్ ఇంజనీర్‌కు విజ్ఞాపన

గుంటూరు, (తూర్పు), జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఎన్ఎస్‌పీ ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ చాంద్ బాషా కోరారు. ఈ మేరకు ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ బి శ్యామ్ ప్రసాదుకు ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనం తరం చాంద్ బాషా మాట్లాడుతూ ఎన్ఎస్‌పీలో ఏడేళ్లుగా పదోన్నతులు జరగలేదని, దీంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యను దృష్టిలో పెట్టుకుని పదోన్నతి ప్రక్రియలను ప్రారంభించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉద్యోగ సంఘ నాయకులు మురళీ కృష్ణ, లక్ష్మీ నారాయణ, నాగరాజు, బి శ్రీనివాసరెడ్డి, పెద కోటయ్య తదితరులు ఉన్నారు.

కుమారుడితో సహా తల్లి అదృశ్యం


మహ్మద్‌తో తల్లి సుల్తాన

స్థానిక లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నంబూరు సుభాని కాలనీకి చెందిన మహిళ సుల్తానా (21) తన నాలుగేళ్ళ కుమారుడు షేక్ మహ్మద్‌ను వెంట బెట్టుకుని ఇంటి నుంచి బయటకువెళ్ళి తిరిగిరాలేదు. సుభాని కాలనీ పీకలవాగు కట్ట ప్రాంతానికి చెందిన ఆమె ఏటుకూరు రోడ్డులోని ఒక టైల్స్ షాప్‌లో పని చేస్తుంటుంది. ఈ నెల 6న పని నిమిత్తం తన నాలుగేళ్ల కుమారుడు షేక్ మహమ్మద్‌ను తీసుకొని వెళ్ళింది. అప్పటి నుంచి తిరిగి ఇంటికి రాలేదు. షేక్ నాగూర్ బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు లాలాపేట పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు లాలాపేట పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని పోలీసులు కోరారు.

ఆటోనగర్‌లో ప్రమాదవశాత్తు మహిళ మృతి


కంభంపాటి రమణి

పెదకాకాని, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు మహిళ మృతి చెందిన సంఘటన ఆటోనగర్‌లో శనివారం చోటుచేసుకుంది. పెదకాకాని పోలీసుల కథనం ప్రకారం, గుంటూరు రెడ్డిపాలెం శివార్లలోని ఆదిత్యనగర్ రెండో లైనుకు చెందిన బోయపాటి వెంకటేష్ భార్య కంభంపాటి రమణి (26) ఆటోనగర్ లోని దిండ్లు, పరుపులు తయారు చేసే ఒక కంపెనీలో పని చేస్తుంటుంది. పనిచేస్తున్న క్రమంలో ప్రమాదవ శాత్తు మిషన్‌లో పడ్డ ఆమెకు తీవ్ర గాయాలై అక్కడి కక్కడే మృతి చెందింది. ఈ సమా చారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి పోలీసులు వెళ్లారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తోన్న కూటమి ప్రభుత్వం

● సైక్లింగ్ క్రీడాకారిణిని అభినందించిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. రాష్ట్రం తరపున జాతీయ సైక్లింగ్ పోటీ లకు ఎంపికైన గుంటూరుకు చెందిన షేక్ అస్రాతున్నీసా శనివారం ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అస్రాతున్నీసాకు అభినందనలు తెలిపారు. ఉత్తరాఖండ్‌లో ఈ నెల 28 నుంచి నిర్వహించనున్న జాతీయ సైక్లింగ్ పోటీలకు అస్రాతున్నీసా ఎంపిక కావడం గుంటూరు జిల్లాకే గర్వకారణమని అన్నారు. క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రదర్శన ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని చెప్పారు. గుంటూరు నగరంలోనూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మైదానాలను అభి వృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ క్రీడల కోటాను పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని తెలిపారు.


సైక్లింగ్ క్రీడాకారిణి అస్రాతున్నీసాకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నసీర్


తైక్వాండో క్రీడాకారులతో ఎమ్మెల్యే మాధవి

కూటమి పాలన క్రీడాకారులకు స్వర్ణయుగం

● గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఎన్డీఏ కూటమి పాలన క్రీడాకారులకు స్వర్ణయుగమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. ఇటీవల తాడిపత్రిలో జరిగిన తైక్వాండో పోటీల్లో అండర్-14 బాలికల విభాగంలో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కాశీనాథ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన బీ. రమ్యశ్రీ, బీ. హర్షవర్ధిని, భవిష్య వెంకట విజయ్, వైదిక్ సాదిత్యరెడ్డిలను ఆమె శనివారం అభినందించారు. ఈ నెల 27 నుంచి హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటి గుంటూరుకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజనరీ పాలనలో అన్ని రంగాలకూ ప్రోత్సాహం ఉంటుందని, రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేసే క్రీడలు, క్రీడాకారులకు కూటమి పాలనలో మంచిరోజులు వచ్చాయని చెప్పారు. మానవ వనరుల మంత్రిగా యువనేత లోకేశ్ క్రీడాకారులకు మరిన్ని సదుపాయాలు, అవకాశాలు కల్పిస్తారని చెప్పారు. స్కూలు స్థాయిలోనే విద్యార్థిని, విద్యార్థులు తైక్వాండోలో శిక్షణ అందిస్తే భవిష్యత్తులో వారిలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తుందన్నారు. అకాడమీ నిర్వాహకులు కాశీనాథ్ రెడ్డి, సాయి సుబ్రహ్మణ్యం, విజయ్ లను ఎమ్మెల్యే మాధవి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వడ్లమూడి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ఫ్లాష్ కార్డ్స్ గుర్తింపులో సత్తా చాటిన చిన్నారి


చిన్నారి హర్షిత తల్లికి ప్రశంసాపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే మాధవి, చిత్రంలో చిన్నారి

ఫ్లాష్ కార్డ్స్ గుర్తింపులో తన సత్తా చాటిన స్థానిక పట్టాభిపురానికి చెందిన 6 నెలల చిన్నారి పసుపులేటి హర్షిత తల్లి దం డ్రులను ఎమ్మెల్యే మాధవి అభి నందించారు. చిన్నారి మేధాసంపత్తిని గుర్తిస్తూ నోబుల్ వరల్డ్ రికార్డు చిన్నారికి ప్రశంసా పత్రం, మెడల్‌ను పంపించగా, ఆ మెడ ల్‌ను చిన్నారి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే అందజేశారు. 6 నెలల చిన్నారి మొత్తం 210 కార్డులను గుర్తించిందని, ఇందులో కేంద్ర, రాష్ట్ర మం త్రులు, పండ్లు, కూర గాయలు, రంగులు, పూలు, పక్షులు వంటివి ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు జెట్టి బాబు, మిర్యాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవన్ నిర్మాణపు పనులు పూర్తిచేయాలి: కలెక్టర్


అంబేడ్కర్ భవన్ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

గుంటూరు(తూర్పు), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏసీ కళాశాల ఎదు రుగా ఉన్న అంబేడ్కర్ భవన్ నిర్మాణపు పనులను పూర్తి చేసి విని యోగంలోకి తీసుకు రావా లని అధికారులకు కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశాలు ఇచ్చారు. ఆర్డీవో కె. శ్రీనివాసరావుతో కలసి అంబేడ్కర్ భవన్‌ను శనివారం ఆమె పరి శీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో రూ.10 కోట్ల నిధులు విడుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, అయితే ప్రస్తుతానికి అంచనా సుమారు రూ.12 కోట్లు అవసరం వుంటుందని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. అనిల్‌కుమార్ కలెక్టర్‌కు చెప్పారు. దీంతో అవసరమైన నిధులపై అంచనాతో ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పశ్చిమ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చెంచులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించని వారికి జరిమానా పెంపు

● రూ.135 నుంచి రూ. 1035కు
● మార్చి నుంచి అమల్లోకి వస్తుంది : ఎస్పీ

గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ మార్చి 1 నుంచి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్పీ సతీష్‌కుమార్ స్పష్టం చేశారు. హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వ్యక్తిపై ప్రస్తుతం ఉన్న అపరాధ రుసుం రూ. 135ను మార్చి 1 నుంచి రూ. 1035కు పెంచినట్లు తెలిపారు. మార్చి నుంచి హెల్మెట్ ధారణపై పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు శనివారం ఈస్ట్, వెస్ట్ ట్రాఫిక్ సీఐలు అశోక్‌కుమార్, సింగయ్యలు తమ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో మాట్లాడారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనచోదకుడు హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించ కుండా పట్టుబడితే మార్చి నుంచి రూ. 1035 వసూలు చేస్తామన్నారు.


నేర సమీక్షా సమావేశంలో ఏపీపీ శ్యామలను మెమెంటోతో సత్కరిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, ప్రాసిక్యూషన్స్ డిప్యూటీ డైరెక్టర్ బర్కత్ అలీ ఖాన్, ఏఎస్పీ సుప్రజ

100 మంది రౌడీషీటర్లపై కఠిన చర్యలు

● నేరాల నియంత్రణకు సరైన ప్రణాళిక
● శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన అజెండా
● అర్ధసంవత్సర నేర సమీక్షలో ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్న మొదటి 100 మంది రౌడీషీటర్లపై కఠినచర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ సతీష్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రెండో అర్ధసంవత్సర నేర సమీక్షా సమావేశం జరిగింది. ప్రస్తుతం పోలీస్ పోలీస్ కార్యాలయంలో, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యల పరిష్కారం, పారిపోయిన నేరస్తుల అరెస్టు పెండింగ్ వివరాలు, అన్ని రకాల నేరాల గురించి విస్తృతంగా చర్చించారు. పలు కేసులలో నేరస్తులకు త్వరితగతిన శిక్షపడటంలో విశేష కృషి చేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో సమీక్ష, వారి సేవలకు గాను సత్కరించారు. నేరాల నియంత్రణకు సరైన ప్రణాళికతో కూడిన విజన్ స్టేట్మెంట్ రూపకల్పన, ఎన్ఫోర్స్మెంట్, బందోబస్తు, పోలీస్ సిబ్బంది పనితీరు, కష్టపడే వారిని గుర్తించి ప్రోత్సహించడం వంటి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. విజన్‌స్టేట్మెంట్ ప్రకారం అన్ని నేరాలను 15 శాతం తగ్గించడం, శారీరక నేరాల్లో 10 శాతం తగ్గించడం, మహిళలపై నేరాలను 20 శాతం తగ్గించడం, ఆస్తి నేరాలను 15 శాతం తగ్గించడం వంటివి చేపట్టాలని నిర్ణయించారు. అరెస్టు పెండింగ్‌లో ఉన్న నిందితుల్లో 50 శాతం మందిని అరెస్టు చేయాలని ఎస్పీ ప్రకటించారు. గంజాయి ఎక్కువగా అమ్మే వారిలో మొదట 10 మందిపై కఠిన చర్యలు చేపట్టాలని, రోడ్డు ప్రమాదాలను పది శాతం, సైబర్ నేరాలను పదిహేను శాతానికి తగ్గించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలు నియంత్రణ, నేరస్తులను కనిపెట్టడం, రికార్డు ,కంప్యూటర్ పనులలో ప్రతిభ ఆధారంగా పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది,మహిళా పోలీసులకి ఎస్పీ మెమెంటోలను, ప్రశంసాపత్రాలను అందించారు. ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి.సిరాజుద్దీన్, పోక్సో ప్రత్యేక కోర్టు మాజీ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె శ్యామల, నాలుగవ అదనపు జిల్లా అండ్ సెషన్స్ కోర్టు, బాపట్ల అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం శ్రీకాంత్, ఐదవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి కృష్ణను, న్యాయపరమైన సలహాలు, సూచనలను అందించిన ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ బర్కత్ అలీఖాన్‌ను సత్కరించారు. సమీక్షలో అదనపు ఎస్పీలు జీవి రమణమూర్తి, రవిబాబు, కే సుప్రజ, ఏ హనుమంత్, సీతారామయ్య పాల్గొన్నారు.

జగన్ హయాంలో పారిశ్రామికరంగంపై నిర్లక్ష్యం

● ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్



గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయాంలో దోచుకోవడం, దాచుకోవడంపై పెట్టిన శ్రద్ధ పారిశ్రామికరంగంపై పెట లేదని, పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీఐడీసీ) చైర్మన్ దేగల ప్రభాకర్ విమర్శించారు. టీడీపీ నగర కార్యాలయంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి హయాంలో నాలుగు సార్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులు జరిగితే కేవలం ఒక్కసారి మాత్రమే ఆయన దావోస్ వెళ్ళారని అన్నారు. చంద్ర బాబుతో గతంలో ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలతోనే దావోస్‌లో జగన్ నాడు ఒప్పందాలు చేసుకున్నారని విమర్శించారు. నాడు జగన్‌ని చూసి బెంబేలెత్తిపోయిన పారిశ్రామికవేత్తలే నేడు సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్ ఎక్కడికి వెళ్ళినా రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నా రన్నారు. ఎగ్జిక్యూటివ్ బోర్డులతో చర్చించి రాష్ట్రానికి వస్తామని సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. బిల్ గేట్స్ వంటి పారి శ్రామిక దిగ్గజం చంద్రబాబును సాదరంగా ఆహ్వానించి, ఎంతైనా పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్- 2047 విజయాన్ని సూచిస్తోందన్నారు.


బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రజా, కార్మిక సంఘాలు

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

● కార్మిక, ప్రజా, రైతు సంఘాల పిలుపు

గుంటూరు(తూర్పు), జనవరి 25(ఆంధ్రజ్యోతి): కేంద్రం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలనూ ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని కార్మిక, ప్రజా, రైతు సంఘాలు పిలుపు నిచ్చాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక శంకర్ విలాస్ సెంటర్ నుంచి గుజ్జనగుండ్ల వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు, రైత లకు ఉరితాడులా లేబర్‌కోడ్‌లు, వ్యవసాయ చట్టాలు మారాయని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్ఠం చేసి, రోజు వేతనం రూ 600 ఇచ్చి 200 రోజుల పనిదినాలను అమలు చేయాలన్నారు. మండల కేంద్రాల వద్ద ఆదివారం జరిగే నిరసనలు జయప్రదం చేయాలన్నారు. కేవీ ప్రసాదు, కంచు మాటి అజయ్, వీ రాధాకృష్ణమూర్తి, పాశం రామారావు, కొల్లి రంగారెడ్డి, బైరగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థుల పేర్లు తొలగింపు సబబు కాదు: ఏపీటీఎఫ్

గుంటూరు (విద్య) జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బోగస్ ఎన్‌రోల్‌మెంట్ పేరుతో వ్యవసాయ పనులతో తాత్కాలికంగా తలిదండ్రులతో వలస వెళ్లిన విద్యార్థుల పేర్లను పాఠశాలల నుంచి మూకుమ్మడిగా తొలగించడంసబబు కాదని ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.లింగేశ్వరరెడ్డికి, గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారికి సీవీ రేణుకకి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షుడు కె.బసవలింగారావు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల పేరుతో 24న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండల విద్యాశాఖాధికారులు, క్లస్టర్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు,పంచాయితీ సెక్రెటరీ లు మూకుమ్మడి దాడిగా పాఠశాలలకు వెళ్లి 20,30 రోజుల పైన గైర్హాజరైన వారి వాస్తవ వివరాలు తెలుసుకోకుండా విద్యార్థుల పేర్లను తొలగించాలని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావడం సబబు కాదని అన్నారు.

కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నాయకుల నిరసన

గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే ఆయా పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన ప్రదర్శన చేశారు. ఏపీసీసీ పిలుపు మేరకు తాళి బచావో పేరుతో పళ్ళాలు మోగిస్తూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శబ్దాలు చేస్తూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చిలకా విజయ్‌కుమార్ మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ పోరాడుతుందని వారు అన్నారు. నిరసనలో పశ్చిమ కాంగ్రెస్ ఇన్‌చార్జి రాచకొండ జాన్‌బాబు, గడ్డం పాల్ విజయ్ కుమార్, బిళ్ళా సునీల్, గాదె నాగే శ్వరరావు, యన్నం సుధీర్ బాబు, పాలపాటి అనీల్, సుభాని, నాగూర్‌బాబు పాల్గొన్నారు.

లైసెన్స్ ఫీజు మాత్రమే తీసుకుంటున్నారు

● మార్కెటింగ్ ఏడీ రాజబాబు

గుంటూరు సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కోల్డ్ స్టోరేజ్‌ల లైసెన్స్ పునరుద్ధరణ కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు మాత్రమే వసూలు చేస్తున్నారని మార్కెటింగ్ ఏడీ బీ రాజబాబు తెలిపారు. 'ఫైర్ సేఫ్టీకి రూ. 10 వేలు' అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన వార్తపై ఆయన ఆయా మార్కెటింగ్ కమిటీల వివరణ తీసుకున్నారు. ఏదైనా కారణం చేత ప్రమాదం సంభవిస్తే కనుక రావాల్సిన ఇన్సూరెన్స్ మొత్తంతో సంబంధం లేకుండా రైతులకు ఇవ్వాల్సిన పరిహారం చెల్లించేందుకు పూర్తి సమ్మతము తెలుపుతూ కోల్డ్ స్టోరేజ్‌ల యాజమాన్యం నుంచి అఫిడవిట్ తీసుకొని లైసెన్స్‌ల నవీకరణ చేసినట్లు తెలియజేశారు. లైసెన్స్‌ల నవీకరణ కోసం లైసెన్స్ ఫీజ్ రూ. 5 వేలు, లేట్ ఫీజ్ కింద అదనంగా రూ.5 వేలు, దరఖాస్తు రుసుము రూ.100తో కలిపి మొత్తము రూ. 10,100 కి రశీదు ఇచ్చినట్లు వివరించారు.

మానసిక, శారీరక దారుఢ్యానికి క్రీడలు దోహదం

● శాప్ చైర్మన్ రవినాయుడు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రవి నాయుడు

గుంటూరు (విద్య) జనవరి 25 (ఆంధ్రజ్యోతి):క్రీడలు మానసిక, శారీరక ధారుఢ్యానికి దోహదం చేస్తాయని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఎ.రవి నాయుడు అన్నారు.భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో భాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట్ సెమీ ఫైనల్ పోటీలు జె కే సికళాశాల క్రీడ మైదానంలో శనివారం ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శా ప్)చైర్మన్ ఎ.రవినాయుడు ప్రారంభించారు. రవినాయుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు పెంపొందించడానికి పోటీలు నిర్వహించడం హ ర్షణీయమని అన్నారు. భాష్యం చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా తమ విద్యా సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. తొలుత రవినాయుడు చేతులమీదుగా జ్యోతిప్రజ్వలన కార్యక్రమం ప్రారం భించారు. ఉదయం సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లో సరనరావుపేట నింజాస్ జట్టుతో వైజాగ్ వెలాసిటీ-3 జట్టు తలపడగా వైజాగ్ వెలాసిటీ-3 జట్టు విజయం సాధిం చింది. మధ్యాహ్నం సెమీ ఫైనల్స్ మ్యాచ్లో వెస్ట్ గోదావరి వారియర్స్ జట్టుతో హైద్రాబాద్ హైలాండర్స్-2 జట్టు తలపడగా హైదరాబాద్ హైలాండర్స్-2 జట్టు విజయం సాధించింది. పోటీల్లో గెలుపొందిన జట్లకు చైర్మన్ భాష్యం రామకృష్ణ ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

● కనుమూరి హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాసరావు


లేమల్లెపాడు ఎంపీపీ స్కూల్లో మొక్కలు నాటుతున్న సర్పంచ్ శివపార్వతి, డాక్టర్ కనుమూరి శ్రీనివాసరావు బృందం

వట్టిచెరుకూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం దోహదపడుతుందని గుంటూరులోని కనుమూరి హాస్పిటల్ అధినేత డాక్టర్ కనుమూరి శ్రీనివాసరావు తెలిపారు. పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా 'బడి తోట'ను మండలంలోని లేమలెపాడులోని ఎంపీపీ స్కూల్ ఆవరణలో నాలుగు వందల రకాల పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వృక్ష సంపదను పెంచటానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న డాక్టర్ కను మూరి శ్రీనివాసరావు, స్కూల్ హెచ్ఎం ఎం శ్రీధర్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు పాతూరి కృష్ణారావుల అభ్యర్థన మేరకు రూ.1.50 లక్షలు విలువైన వివిధ రకాల పండ్ల మొక్కలను స్కూల్ ప్రాంగణంలో నాటేందుకు ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం సర్పంచ్ పాతూరి శివపార్వతి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు పాతూరి కృష్ణారావు, హెచ్ఎం శ్రీధర్ తొలుత మొక్కను నాటగా నాయకులు, అధికారులు నాలుగు వందల మొక్కలు నాటారు. వెయ్యి మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. వారం రోజులుగా శ్రీనివాసరావు స్కూల్ ప్రాంగణంలో ఖాళీ ప్రదేశాన్ని శుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటేందుకు అనువుగా గోతులు తీయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కే నాగ రాజకుమారి, ఎంపీడీవో రమేష్ బాబు, ఎంఈవో నిర్మల, ఎండోమెంట్ కమిటీ చైర్మన్ ఒంగోలు కృష్ణారావు పాల్గొన్నారు.

సమర్థ నాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకం


ప్రసంగిస్తున్న డాక్టర్ జీ సమరం, వేదిక పైన లక్ష్మణరెడ్డి తదితరులు

పెదకాకాని, జనవరి 25(ఆంధ్రజ్యోతి): భవ్యమైన, దివ్యమైన భారత నిర్మా ణంలో సమర్థనాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకమని, యువత తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రముఖ వైద్యుడు డాక్టర్ జి. సమరం అన్నారు. వీవీఐటీ కళాశాల, జనచైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. వీవీఐటీ ఆడిటోరియంలో నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. సమరం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటర్లే యజమానులని, పాలకులు సేవకులుగా మాత్రమే పని చేయాలన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ప్రజా స్వామ్యం పరిరక్షించాలంటే ఎన్నికల వ్యయం గణనీయంగా తగ్గాలని కోరారు. సామాజిక విశ్లేషకుడు టి. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. డబ్బు, మద్యం పాత్ర లేకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీ ప్రిన్సి పాల్ వై.మల్లికార్జునరెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి ఐఎల్‌జే భక్తా సింగ్ పాల్గొన్నారు.

తెలంగాణ డీఎంఈగా డాక్టర్ నరేంద్రకుమార్

● అభినందనలు తెలిపిన డాక్టర్ ఠాగూర్


డాక్టర్ నరేంద్రకుమార్

గుంటూరు మెడికల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వ నూతన వైద్య విద్య సంచాలకులుగా నియమితులైన గుంటూరుకు చెందిన పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ ఆరె నరేంద్రకుమార్ కు గుంటూరులోని హైమా ఆసుపత్రి అధినేత డాక్టర్ ఏ రవీంద్రనాథ్ ఠాగూర్ శనివారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్న ఆయనను డీఎంఈగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ వైద్య విద్యా రంగంలో అత్యున్నత పోస్టును గుంటూరుకు చెందిన నరేంద్రకుమార్ ఎంపిక కావడం అభినందనీయమనిపేర్కొన్నారు. నరేంద్రకుమార్ విద్యా భ్యాసం అంతా గుంటూరులోనే సాగింది. జేకేసీ కళా శాలలో ఇంటర్ చదివిన ఆయన గుంటూరు వైద్య కళాశాలలో ఎంబీబీఎస్, ఎంఎస్ జనరల్ సర్జరీ చేశారు. హైదరాబాద్‌లోని నిలోఫర్ హాస్పిటల్‌లో ఎంసీహె చ్ పీడియాట్రిక్ సర్జరీ చేశారు. 1993లో ప్రభుత్వ సర్వీసులో చేరిన నరేంద్రకుమార్, 33 ఏళ్ల పాటు వివిధ వైద్య సంస్థల్లో విధులు నిర్వహించారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో శాశ్వత ప్రాతిపదికన డీఎంఈ (అకడమిక్)గా నియమితులయ్యారు.

పశ్చిమ డెల్టాకాల్వకు 1716 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టా కాల్వకు 1716 క్యూసెక్కుల సాగునీటిని శనివారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.5 అడుగుల నీటిమట్టం ఉండగా, దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 100 క్యూసెక్కుల నీరు, రేపల్లె కాల్వకు 150 క్యూసెక్కులు, తూర్పు కాల్వకు 229 క్యూసెక్కులు, పశ్చిమ కాల్వకు 180 క్యూసెక్కులు, నిజాంపట్నం కాల్వకు 80 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

నేడు మంత్రి నాదెండ్ల మనోహర్ రాక

మంగళగిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆదివారం మంగళగిరి వస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. గౌతమబుద్ధ రోడ్డులోని చిల్లపల్లి నాగేశ్వరరావు కల్యాణ మండపంలో మధ్యాహ్నం 2 గంటలకు జరుగనున్న జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని తెలిపారు.

రాజధాని రోడ్లు తవ్వి.. గ్రావెల్ చోరీ

• ముగ్గురి అరెస్టు



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసరావు

మంగళగిరి సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాజధానిలో ప్రభుత్వం నిర్మించిన గ్రావెల్ రోడ్లను అర్ధరాత్రుళ్లు తవ్వి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులను మంగళగిరి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళగిరి సర్కిల్ కార్యాలయంలో రూరల్ సీఐ వై శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ శనివారం రాత్రి నిందితుల వివరాలను వెల్లడించారు. మంగళగిరి, ఎర్రబాలెం, తాడేపల్లికి చెందిన సురేష్‌బాబు, సన్నిధి ఏసు, మస్తాన్ వలిలు ముఠాగా ఏర్పడి రాజధాని ప్రాంతమైన మంగళగిరి మండలం కృష్ణాయపాలెం గ్రామపరిధిలోని ఈ-8 రోడ్డును ధ్వంసం చేసి గ్రావెల్ దొంగతం చేస్తున్నారు. ఈ దోపిడీ పర్వంపై ఈ నెల 8వ తేదీన పోలీసులకు ఫిర్యాదు అందింది. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు రాత్రివేళల్లో నిఘా ఉంచి ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నారు. రాజధాని రోడ్ల గ్రావెల్‌ను తవ్వి ఓ ప్రైవేటు వెంచర్‌కు తరలించాలని నిందితులు భావించారు. అయితే, పాత మట్టి కావడంతో వెంచర్ యాజమాని తిరస్కరించాడు. దీంతో దొంగిలించిన గ్రావెల్‌ను ఊరి చివరన 80 అడుగుల పొడవు, నాలుగు అడుగుల లోతులో గుంతలు తవ్వి పూడ్చిపెట్టారు. ఎవ్వరికీ అనుమానం రాకుండా పైన నల్లమట్టిని కప్పివుంచారు. ఈ విషయాలన్నీ పోలీసుల విచారణలో వెలుగుచూశాయి. నిందితులకు సహకరించిన లారీ డ్రైవర్లు, జేసీబీ ఆపరేటర్లపై కూడా కేసులు నమోదు చేశారు.

28న నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

మంగళగిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఏపీ నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవం ఈ నెల 28వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతుందని నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మున్నంగి శివశేషగిరిరావు తెలిపారు. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను శనివారం మంగళగిరిలో ఆవిష్కరించారు. శివశేషగిరిరావు మాట్లాడుతూ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని శివనాథ్, పలువురు ఎమ్మెల్యేలు, కూటమి నేతలు హాజరవుతారని చెప్పారు. నాయీబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నేతలు నాదెండ్ల వెంకటేశ్వరరావు, కొమ్మూరి మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

28న జాబ్‌మేళా

మంగళగిరి (ఎర్రబాలెం), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామ పరిధిలోని డాన్‌బోస్కో ఉన్నత పాఠశాలలో ఈ నెల 28వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు దిశ డాన్‌బోస్కో సేవా విభాగం నిర్వాహకుడు పీ.జీవన్ తెలిపారు. పాఠశాల ఆవరణలో శనివారం ఆయన వివరాలను వెల్లడించారు. ఈ నెల 31వ తేదీన పునీత డాన్‌బోస్కో పండుగను పురస్కరించుకుని 28న ఐసీఎస్ఈ స్కూల్ ఆవరణలో జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఫార్మసీ, డిప్లొమో, డిగ్రీ, పీజీ విద్యార్థులు హాజరుకావొచ్చని తెలియజేశారు. సమావేశంలో సాగర్ రాజు, డాన్‌బోస్కో నిర్వాహకులు జీ చిన్నప్ప, పీకే జోస్, మర్రెడ్డి, జోసెఫ్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి బియ్యం అందజేత

పెదనందిపాడు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక లయన్స్ మాంటిస్సోరీ సీబీఎస్ పాఠశాల విద్యార్థులు వృద్ధాశ్రమానికి శనివారం బియ్యం విరాళంగా అందజేశారు. చిటికెడు చేతులతో పిడికెడు బియ్యం సాయం కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ఇళ్ల నుంచి తీసుకువచ్చిన 1.70 క్వింటాళ్ల బియ్యాన్ని బాపట్ల జిల్లా పర్చూరు మండలం అడుసుమల్లిలోని శబరి వృద్ధాశ్రమ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ముద్దన నగరాజకుమారి విద్యార్థులను అభినందించారు.

నేటి ర్యాలీని జయప్రదం చేయాలి

తాడేపల్లి టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలపై ఆదివారం జరిగే ట్రాక్టర్, బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకర్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని మేకా అమరారెడ్డి భవన్‌లో ప్రజాసంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ర్యాలీలో కార్మికులు, రైతులు, కర్షకులు పాల్గొనాలని కోరారు.

ఘనంగా 15వ జాతీయ ఓటరు దినోత్సవం

తుళ్లూరు(ఐనవోలు), జనవరి 25(ఆంధ్రజ్యోతి): వీఐటీ (వేలూరు ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) ఏపీ విశ్వవిద్యాలయంలో గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ ఏ భార్గవతేజ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తప్పనిసరిగా ఎన్నికల్లో పాల్గొనాలని తెలియజేశారు. విద్యార్థులందరితో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. అనేకసార్లు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధులను సత్కరించారు. వీఐటీ వైస్ ఛాన్సలర్ ఎస్‌వీ కోటారెడ్డి మాట్లాడుతూ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించటానికి నమోదుకు వేదికగా వీఐటీని వేదికగా ఎందుచుకున్నందుకు ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. 2017లో 600 మందితో మొదలైన వీఐటీ - ఏపీ విశ్వవిద్యాలయం ఇప్పుడు 17000 విద్యార్థులను కలిగి ఉందని తెలియజేశారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఓటర్ దినోత్సవం నాడు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు మాట్లాడుతూ ఓటరు చురుగ్గా పాల్గొనడమే బలమైన ప్రజాస్వామ్యానికి పునాది అని.. అర్హులైన ప్రతిఒక్కరినీ ముఖ్యంగా యువత ఓటర్లుగా తమ బాధ్యతను స్వీకరించి దేశ భవిష్యత్తును రూపొందించటంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఐటీ రిజిస్ట్రార్ జగదీష్ ముదిగంటి, స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఖాదర్ పాషా, తహసీల్దార్లు సుజాత, నాసరయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



వీఐటీలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ



ఓటరు దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఆర్వో లక్ష్మీకుమారి, తహసీల్దారు రాఘవేంద్ర

డీన్లు ఫణికుమార్, బాలమురళీకృష్ణ శాఖాధిపతులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● **ఫిరంగిపురం(ఆంధ్రజ్యోతి):** ఫిరంగిపురంలో శని వారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జే ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. నిర్భయంగా ఓటు వేస్తామని కార్యాలయ సిబ్బంది గ్రామ పెద్దలతో తహసీల్దార్ ప్రతిజ్ఞ చేయించారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

తాడికొండ(మోతడక), జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఓటు కలిగిన ప్రతిఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కే నాగ శ్రీనివాసరావు అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థ పారదర్శకంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, డిబెటింగ్, పెయింటింగ్, క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి

● నియోజకవర్గ అధికారి ఎ.లక్ష్మీకుమారి

మంగళగిరి సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): 18 సంవత్సరాలు నిండి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి ఎ.లక్ష్మీకుమారి కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మంగళగిరి పట్టణం, మండలంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి నగర్ వీజే డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్నికల సిబ్బంది అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మానవహారం నిర్మించి ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. నూతక్కిలో జరిగిన ర్యాలీలో రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి హరినారాయణ చక్రవర్తి పాల్గొన్నారు. కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. నూతక్కిలో సీనియర్ ఓటర్లు గోగుల కాశీ అన్నపూర్ణమ్మ (103), దివ్యాంగ ఓటరు బుల్లా మరియదాసు, కాజలో సీనియర్ ఓటర్లు ఈదా నాగేంద్రరెడ్డి (96), అప్పికట్ల గోపాలరావు (94)లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో తహసీల్దారు దినేష్ రాఘవేంద్ర, వీజే విద్యా సంస్థల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్, ప్రిన్సిపాల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్‌ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.



దుగ్గిరాల మెయిన్‌రోడ్‌లో ర్యాలీలో పాల్గొన్న అధికారులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు

● **దుగ్గిరాల (ఆంధ్రజ్యోతి):** ఓటువేసి సమర్థుడైన నాయకుడిని దేశానికి అందించడం మనందరి బాధ్యతని తహసీల్దార్ ఐ సునీత అన్నారు. దుగ్గిరాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి కొత్తరఘురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ సునీత మాట్లాడుతూ 18ఏళ్ల పైబడిన వారంతా ఓటు నమోదు చేయించుకుని, తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్ మీదుగా శివాలయం సెంటర్ వరకూ కొనసాగిన ర్యాలీ అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. సీనియర్ ఓటర్లను తహసీల్దార్ సునీత, ఆర్ఐ త్రివేణి, ఈవోపీఆర్డీ జవహర్, తదితరులు ఘనంగా సత్కరించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొత్త గిరిధరరావు, వైస్‌ప్రిన్సిపాల్ రాఘవరెడ్డి, పలుగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందించారు.

● **తాడేపల్లి టౌన్ (ఆంధ్రజ్యోతి):** తాడేపల్లిలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంటీఎంసీ డిప్యూటి కమిషనర్ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది హైస్కూల్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కృష్ణుడి గుడి వద్ద మానవహారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తాతిరెడ్డి, వీఆర్వో రంగరావు, విద్యాశాఖ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం : తహసీల్దార్

కాకుమాను, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు వజ్రాయుధం అని తహసీల్దార్ వెంకటస్వామి అన్నారు. కాకుమాను జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవోలు కెన్నడీ, విజయ్ భాస్కరరావు, ప్రధానోపాధ్యాయుడు సత్యం, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● **పెదనందిపాడు (ఆంధ్రజ్యోతి):** 18 సంవత్సరాలు నిండిన ప్రతిపౌరుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య వ్యవస్థపై స్థిరమైన విశ్వాసం కలిగి స్వచ్ఛ, న్యాయమైన శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టుకోవడంలో భాగస్వాములు కావాలని తహసీల్దార్ శంకరబాబు అన్నారు. స్థానిర తహసీల్దార్ కార్యాలయం, పీఏఎస్ కళాశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు కార్యక్రమంలో టీటీ కరీముల్లా, ఆర్ఐ సాహితీమోహన్, ప్రిన్సిపాల్ జీ వీరరాఘవయ్య, పీడీ పాతూరి శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమర్థ నాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకం

● డాక్టర్ జీ సమరం



ప్రసంగిస్తున్న డాక్టర్ సమరం, వేదికపైన లక్ష్మణరెడ్డి తదితరులు

పెదకాకాని, జనవరి 25(ఆంధ్రజ్యోతి): సమర్థవంతమైన నాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకమని, యువత తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ జాతీయ అధ్యక్షులు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ జీ సమరం అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వీవీఐటీ కళాశాల, జనచైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వీవీఐటీ ఆడిటోరియంలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్య క్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సమరం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమో దు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటర్లే యజమానులని పాలకులు సేవకులుగా మాత్రమే పని చేయాలన్నారు. సామాజిక విశ్లేషకుడు టి.ధనుంజయరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆర్థిక, రాజకీయ అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో డబ్బు, మ ద్యం పాత్ర లేకుండా ఓటు హక్కును వినియోగించుకో వాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వీవీఐటీ ప్రిన్సిపాల్ వై మల్లికార్జునరెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి ఐఎల్‌జే భక్తాసింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉండవల్లి శ్రీదేవికి సత్కారం



శ్రీదేవిని సత్కరిస్తున్న దళిత జేఏసీ నేతలు

తాడేపల్లి టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మాదిగ కార్పొరేషన్ కార్యాలయంలో ఛైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవిని అమరావతి దళిత జేఏసీ నేతలు, తాడికొండ నియోజకవర్గ టిడిపి నేతలు పులి చిన్నా, ఆయన మిత్ర బృందం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఇటీవల చెన్నైలో జరిగిన యూరో లాజికల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఇండియన్ కాన్ఫరెన్స్‌లో ప్రజెంట్ చేసిన పోస్టర్ ప్రజెంటేషన్‌లో ఆమెకు మొదటి బహుమతి వచ్చిన సందర్భంగా కలిసి సత్కరించారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

కనుమూరి హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనివాసరావు



లేమల్లెపాడు ఎంపీపీ స్కూల్లో మొక్కలు నాటుతున్న సర్పంచ్ పాతూరి శివపార్వతి, డాక్టర్ కనుమూరి శ్రీనివాసరావు బృందం

వట్టిచెరుకూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం దోహదపడుతుందని గుంటూరులోని కనుమూరి హాస్పిటల్ అధినేత డాక్టర్ కనుమూరి శ్రీనివాసరావు తెలిపారు. పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మండలంలోని లేమల్లెపాడు గ్రామంలోని ఎంపీపీ స్కూల్ ఆవరణలో నాలుగు వందల రకాల పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వృక్ష సంపదను పెంచటానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న కనుమూరి శ్రీనివాసరావు, స్కూల్ హెచ్ఎం ఎం శ్రీధర్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు పాతూరి కృష్ణారావుల అభ్యర్థన మేరకు రూ.1.50 లక్షలు విలువైన వివిధ రకాల పండ్ల మొక్కలను స్కూల్ ప్రాంగణంలో నాటేందుకు ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం సర్పంచ్ పాతూరి శివపార్వతి, పాతూరి కృష్ణారావు, హెచ్ఎం తొలుత మొక్కలను నాటగా నాయకులు, అధికారులు నాలుగు వందల మొక్కలను నాటారు. అలాగే వెయ్యి మొక్కలను గ్రామస్థులకు పంపిణీ చేశారు. వారం రోజులుగా డాక్టర్ కనుమూరి స్కూల్ ప్రాంగణంలో ఖాళీ ప్రదేశాన్ని శుభ్రం చేయటంతో పాటు మొక్కలు నాటేందుకు అనువుగా గోతులను తీయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగ రాజకుమారి, ఎంపీడీవో రమేష్‌బాబు, ఎంఈవో నిర్మల, ఎండోమెంట్ కమిటీ ఛైర్మన్ ఒంగోలు కృష్ణారావు, గ్రామ పెద్దలు బొమ్మినేని భాస్కరరావు, కొణిజేతి బుల్లిబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు మన్నవ పూర్ణచంద్రరరావు, అనంతవరప్పాడు సర్పంచ్ దారా వెంకటరావు, స్పెషల్ అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి తహసీల్దార్‌కు అవార్డు



చీఫ్ సెక్రటరీ నుంచి అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ సీతారామయ్య

తాడేపల్లి, జనవరి 25(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి తహసీల్దార్ డీ సీతారామయ్యకు ఉత్తమ అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ అవార్డును శనివారం అందజేశారు. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ చేతుల మీదుగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆయన ఈ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ సీఈసీ నిమ్మ గడ్డ రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల అభివృద్ధి కోసమే ఆరోగ్య శిబిరాలు

ఫిరంగిపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పశువుల అభివృద్ధి కోసమే పశు ఆరోగ్య శిబిరాలను గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఆర్ వీనీల అన్నారు. శనివారం మండలంలోని 113 తాళ్ళూరు, శిరంగిపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాల సందర్భంగా ఆమె మాట్లాడారు. శిబిరంలో వంద గేదెలు, 40 దూడలకు డీ వార్మింగ్ చేశామని, 15 గేదెలకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు పెరికల ప్రకాశం, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

● **వట్టిచెరుకూరు(లేమల్లెపాడు):** మండలంలోని లేమల్లెపాడు గ్రామంలో పశు వైద్యశిబిరాన్ని సర్పంచ్ పాతూరి శివ పార్వతి ప్రారంభించింది. పశు వైద్యాధికారి డాక్టర్ కోటేశ్వరమ్మ, గ్రామ సెక్రటరీ, పశు వైద్య బృందం పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

పెదనందిపాడు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక పీఏఎస్ కళాశాలలో సమర్థనం గ్లోబల్ ట్రస్టు ఫర్ డిజేబుల్డ్ గుంటూరు వారి ఆధ్వర్యంలో శనివారం గతేడాది ఉత్తమ మార్కులు సాధించిన ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కళాశాలలో డిగ్రీ చదువుతున్న ఐదుగురు, ఇంటర్మీడియట్ చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు రూ.1,01,500ల నగదు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, కళాశాల పాలకవర్గ సభ్యులు ట్రస్టు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మానసిక ఒత్తిడితోనే విద్యార్థుల ఆత్మహత్యలు

● ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్

మంగళగిరి సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు యూనివర్సిటీలు, కళాశాలల్లో యాజమాన్యాలు మానసిక ఒత్తిడికి గురి చేయడం వల్లనే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ అన్నారు. మంగళగిరి ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళగిరి మండలం కురగల్లు గ్రామంలోని అమృత యూనివర్సిటీలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నవదేవ్ అనే విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు యూనివర్సిటీలలో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఆయా యూనివర్సిటీలపై ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, వర్సిటీల్లో విద్యార్థులు జైల్లో మాదిరిగా నిర్బంధించి దారుణంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ సొంత నియోజకవర్గమైన మంగళగిరిలో ప్రైవేటు యూనివర్సిటీల పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అహ్మద్, పఠాన్ సమీర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికరంగంపై జగన్‌రెడ్డి నిర్లక్ష్యం

● ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్



గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): జగన్‌రెడ్డి దోచుకోవడం, దాచుకోవడంపై పెట్టిన శ్రద్ధ ఏనాడు పారిశ్రామిక రంగంపై పెట్టలేదని, పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఐడీసీ) ఛైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు. టీడీపీ నగర కార్యాలయం లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్‌రెడ్డి హయాంలో నాలుగు సార్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులు జరిగితే కేవలం ఒక్కసారి మాత్రమే ఆయన దావోస్ వెళ్లాడన్నారు. అంతకుముందే చంద్రబాబుతో ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలతోనే జగన్‌రెడ్డి మరలా దావోస్‌లో ఒప్పందాలు చేసుకున్నాడన్నారు. అసలు దావోస్ అని చెప్పి లండన్ ఎందుకు వెళ్లాడో వైసీపీ నేతలు ఇంతవరకు సమాధానం చెప్పలేకపోయారన్నారు. జగన్‌రెడ్డిని చూసి బెంబేలెత్తిపోయిన పారిశ్రామిక వేత్తలే సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేశ్ ఎక్కడికి వెళ్ళినా రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నారన్నారు. ఎగ్జిక్యూటివ్ బోర్డులతో చర్చించి రాష్ట్రాని కి వస్తామని సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. బిల్ గేట్స్ వంటి పారి శ్రామిక దిగ్గజం చంద్రబాబును సాదరంగా ఆహ్వానించి, ఎంతైనా పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్- 2047 విజయాన్ని సూచిస్తోందన్నారు. బిల్ గేట్స్ పేరుకు స్పెల్లింగ్ కూడా తెలియని వైసీపీ నాయకులు చంద్రబాబు విజన్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదమన్నారు.

ఆలపాటి గెలుపునకు కృషి చేయాలి

• ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బూర్ల రామాంజనేయులు, ఆలపాటి

గుంటూరు(తూర్పు), జనవరి 25(ఆంధ్రజ్యోతి): రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాదుకు అఖండ మెజార్టీ సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. స్థానిక అరండల్‌పేటలో జిల్లా టీడీపీ కార్యాలయంలో శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గ పట్టభద్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయల ప్రతి ఓటు ఆలపాటికే రావాలన్నారు. ఆలపాటి విజయాన్ని నారా చంద్రబాబునాయుడుకు బహుమతిగా అందజేయలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదు మాట్లాడుతూ ఓటరు నమోదులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యేవరకు క్లస్టర్ ఇన్‌చార్జీలు, స్థానిక నాయకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, నియోజకవర్గ పరిశీలకులు భీమినేని వందనాదేవి, కూటమి నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, కల్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ ఆరోగ్యమందిర్‌కు జేసీ స్థల పరిశీలన



ఆయుష్ ఆరోగ్య మందిర్‌కు స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ భార్గవ్

ప్రత్తిపాడు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని నడింపాలెం వద్ద ఆయుష్ ఆరోగ్య మందిర్ నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని గుంటూరు జాయింట్ కలెక్టర్ జేసీ భార్గవ్ తేజ పరిశీలించారు. గుంటూరు - చిలకలూరిపేట జాతీయ రహదారిలో నడింపాలెం వద్ద కేఎంసీ వైద్యశాల పక్కన సర్వే నెంబరు 149/4 లో 21.61 ఎకరాలను ఆయుష్ ఆరోగ్య మందిర్ నిర్మాణాన్ని చేపట్టడానికి ప్రతిపాదనలు చేశారు. దీనికి సంబంధించిన స్థలాన్ని జేసీ భార్గవ్ తేజ పరిశీలించారు. అనంతరం నడింపాలెం వద్ద సక్కు స్పిన్నింగ్ పక్కన సర్వే నెంబరు 110/ఓ2లో 6.35 ఎకరాలను ఈహెచ్ఎస్ వైద్యశాలకు కేటాయించారు. ఈ స్థలాన్ని భార్గవ్ తేజ పరిశీలించారు. అయితే ఆయుష్ ఆరోగ్య మందిర్ నిర్మాణానికి సంబంధించి కేటాయించిన స్థలంలో గతంలో మైనింగ్ జరిగింది. ఈ సర్వే నెంబరు ఉన్న 21.61 ఎకరాల్లో 15 ఎకరాలు ఆయుష్ ఆరోగ్య మందిర్‌కు ఇస్తారని, గుంతలు లేకుండా భూమి ఉండేలా చూడాలన్నారు. దీనికి సంబంధించిన మ్యాప్‌లు, వివరాలను ప్రత్తిపాడు తహసీల్దార్ కరుణకుమార్, మండల సర్వేయర్ శ్రీనివాసరావులు వివరించారు.

చిత్రలేఖనంలో లీలామాధవ్‌కు ప్రథమ స్థానం



కలెక్టర్ నుంచి సర్టిఫికెట్ అందుకుంటున్న లీలామాధవ్

మంగళగిరి సిటీ, జనవరి 25 (ఆంధ్ర జ్యోతి): జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో మంగళగిరి కేకే మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి పీ లీలామాధవ్ ప్రథమ స్థానం సాధించాడు. గుంటూరు కలెక్టరేట్‌లో శనివారం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి చేతుల మీదుగా లీలామాధవ్ మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నాడు. గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ దరియావలి తదితరులు లీలామాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

● బీజేపీ మండల అధ్యక్షుడు వెలగా

పెదనందిపాడు (వరగాని) జనవరి, 25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు వెలగా గంగాధర్ అన్నారు. వరగానిలో బీజేపీ ఆధ్వర్యంలో రాజ్యాంగ సంవిధాన్ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా అంబేద్కర్, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఏరోజూ గౌరవించలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చి పలు రాష్ట్రాల్లో అంబేద్కర్ స్మృతి వనాలను ఏర్పాటు చేసిందన్నారు. పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్‌షా మాట్లాడిన మాటలను వక్రీకరించడం కాంగ్రెస్ పార్టీకి తగదన్నారు. కార్యక్రమంలో కొల్లా నరేన్, నవీన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఓటర్స్‌డే.. ముగ్గుల పోటీ



కొల్లిపరలో ముగ్గులు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న అధికారులు

కొల్లిపర, జనవరి 25(ఆంధ్రజ్యోతి): జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అధికారులు శనివారం డ్వాక్రా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి తహసీల్దార్ సిద్ధార్థ, ఎంఈవో సాల్మన్‌రాజు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సిద్ధార్థ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పనిసరిగా సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాప్ రెడ్డి, డీటీ ఉప్పాల రాజేష్, ఏఎస్‌వో మనోహర్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ భార్గవ్, ఆర్‌ఐ వంశీకృష్ణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్



డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ నాయకులు

కొల్లిపర, జనవరి 25(ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర భారతీయ జనతాపార్టీ ఆదేశాల మేరకు కొల్లిపర బీజేపీ కార్యాలయంలో శనివారం బీజేపీ నాయకులు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంద్రు మురళీ, బీజేపీ నాయకులు ఆరిమండ రామిరెడ్డి, మునగాల కృష్ణమూర్తి, అశ్వనీకుమార్, నాదెండ్ల మణికంఠ, భట్టిప్రోలు శ్రీను, తియ్యగూర బసివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

● టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు తాడిబోయిన, కేసన



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

తెనాలి రూరల్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతీ యువకులు ఆదివారం నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావులు చెప్పారు. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఎన్నార్ఐ కళాశాలలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబుల ఆధ్వర్యంలో మాజీ ఎంపీ గల్లా జయదేవ్ అమర్‌రాజా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ సౌజన్యంతో తెనాలి, వేమూరు నియోజవర్గాల నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్‌మేళా ద్వారా ఉద్యోగ అవకశాలు కల్పించేలా మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందని, 10వ తరగతి పాస్, ఫెయిల్, ఇంటర్, ఐటీఐ ఇతర విద్యార్హతలు గలవారు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆకర్షణీయమైన జీతం, భోజనం ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మహమ్మద్ ఖుద్దుస్, జొన్నాదుల మహేష్, పాలడుగు ప్రణీత్, మల్లవరపు విజయ్, ఫణిదపు దుర్గ, చల్లగాని శంకర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

శబరి ఆశ్రమంలో నేడు ఉచిత వైద్యశిబిరం

తెనాలి రూరల్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చెంచుపేట శ్రీశబరి వృద్ధాశ్రమంలో దోస్త్ ఇనిషియేటివ్ సహకారంతో ఆదివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 3వరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.ధర్మకుమార్ తెలిపారు. ఈ శిబిరంలో పిల్లల ఆరోగ్యసమస్యలు, జుట్టు రాలుట, మలేరియా, చర్మసమస్యలు, అలర్జీలు, కంటి సమస్యలు, హెర్నియా, వరిబీజం, థైరాయిడ్, వాపులు, సిరలు, జ్వరాలు, కండరాల నొప్పులు, గుండెసమస్యలు, కీళ్లనొప్పులు, దంత సమస్యలకు ప్రముఖ వైద్యులచే పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందించనున్నట్లు చెప్పారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, థైరాయిడ్, పూర్తి రక్తపరీక్ష, షుగర్, బీపీ, హెచ్‌బీఎ1ల వంటి రక్తపరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

సంతాన సమస్యలపై ...

తెనాలి అర్బన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): విజయవాడ నోవా హాస్పటల్స్ సహకారంతో ఆదివారం సంతాన సమస్యలపై ఉచిత వైద్య శిబిరం జరగనుంది. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యం లో నిర్వహించే శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ ప్రా రంభిస్తారు. టుటౌన్ పోలీస్‌స్టేషన్ రోడ్డులోని బెస్ట్ డయాగ్నస్టిక్ సెంటర్ పైఅంతస్తులో శిబిరం జరుగుతుంది. వివాహమై చాలాకా లం సంతానం కలగనివారికి డాక్టర్ స్వప్న పరీక్షించి వైద్య సలహాలు అందిస్తారు. రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధు లు కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈదర శ్రీనివాసరా వు, మురళీకృష్ణ, పూర్ణచంద్, చేతన్ రాజ్, రాజశేఖరరెడ్డి, ఉపేంద్ర పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలో...

తెనాలి అర్బన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కళాశాల వ్యవస్థాపకుడు నన్నపనేని వెంకట్రావు వర్ధంతిని పురస్కరించుకుని మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు శిబిరంలో నేత్ర పరీక్షలు చేశారు. కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ మాట్లాడుతూ, కళాశాల విద్యార్థులందరికీ పరీక్షలు జరిపి అవసరమైనవారికి కళాశాల సాయంతోనే చికిత్సలు అందిస్తామన్నా రు. 400మందికి వైద్య పరీక్షలు చేశారు. ఏవో సుగుణ, ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్, అజయ్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దంత సంరక్షణతో ఆరోగ్యకర జీవనం

పొన్నూరుటౌన్, జనవరి25 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యకర జీవనం కోసం దంత సంరక్షణ అవసరమని సిబార్ వైద్య సంస్థల సీనియర్ డాక్టర్ ఎస్ చైతన్య మోహన్ అన్నారు. మండల పరిధిలోని మామిళపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం సిబార్ సంస్థల ఆధ్వర్యంలో దంత వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి టూత్ పేస్టు, బ్రెష్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు సౌమ్య, దివ్య, కీర్తి, సీహెచ్ రమ్య, మల్లేశ్వరి, పద్మావతి, గాయత్రీ, ఆశ్రిత, పాఠశాల హెచ్‌ఎం ఎం బాలయేసు పాల్గొన్నారు.



విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చైతన్య

ఓటుహక్కుపై అవగాహన కలిగివుండాలి

● తహసీల్దార్ గోపాలకృష్ణ



2కే రన్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ శేషన్న, తహసీల్దార్ గోపాలకృష్ణ తదితరులు

తెనాలి మారీసుపేట, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ గోపాలకృష్ణ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ బండి శేషన్న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహసీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ముఖ్యంగా విద్యార్థులు ఓటు హక్కు గురించి తెలుసుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థ మీద అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి వైకుంఠపురం వరకు 2కే రన్‌ను తహసీల్దార్ గోపాలకృష్ణ, కమిషనర్ శేషన్నతో కలసి పచ్చజండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, టీపీవో సాంబశివరావు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

జేఎంజే కళాశాలలో..

స్థానిక చెంచుపేటలోని జేఎంజే కళాశాలలో శనివారం జాతీయ ఓటర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైనీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిక్కరూ ఓటు హక్కు విలువ తెలుసుకొని ఓటును వినియోగించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులకు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌వోడీ ఆఫ్ పొలిటికల్ సైన్స్ సీహెచ్ విశ్రాంతమ్మ, ఫిజికల్ డైరెక్టర్ అండ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ సుజాత పాల్గొన్నారు.

సమర్థ నాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకం

● డాక్టర్ జి.సమరం



ప్రసంగిస్తున్న డాక్టర్ జీ సమరం, వేదికపైన లక్ష్మణరెడ్డి తదితరులు

పెదకాకాని, జనవరి 25(ఆంధ్రజ్యోతి): భవ్యమైన భారత నిర్మాణంలో, సమర్థవంతమైన నాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకమని, యువత తప్పనిసరిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ జాతీయ అధ్యక్షుడు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ జి.సమరం అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వీవీఐటీ కళాశాల, జనచైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వీవీఐటీ ఆడిటోరియంలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ సభ లో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సభకు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జి.సమరం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదుచేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటర్లే యజమానులని పాలకులు సేవకులుగా మాత్రమే పనిచేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సామాజిక బాధ్యతగా ప్రజలకు ఓటుహక్కుపై అవగాహన కలిగించాలని సూచించారు. జనచైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఓటు ప్రజలకు ఆయుధమని ప్రభుత్వాల మార్పుకు ఒక సాధనం అన్నారు. సామాజిక విశ్లేషకుడు టి.ధనుంజయరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆర్థిక, రాజకీయ అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలలో డబ్బు, మద్యం పాత్ర లేకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. సామాజిక అంశాలపై విద్యార్థులను చైతన్యపరుస్తూ రంగం రాజేష్ బృందం ప్రదర్శించిన గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వీవీఐటీ ప్రిన్సిపాల్ వై.మల్లికార్జునరెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి ఐ. ఎల్.జె.భక్తాసింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సహాయకులకు దరఖాస్తుల ఆహ్వానం

పొన్నూరుటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో ఎస్ వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఆరెమండ, బ్రాహ్మణకోడూరు, పట్టణంలోని ఇందిరా కాలనీ, మునిపల్లె, చేబ్రోలు మండలంలోని శ్రీరంగపురం, తోట్లపాలెం, శేకూరు గ్రామాల్లో అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వారి ధ్రువీకరణ పత్రాలను ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్ర 5 గంటల లోపు ఐసీడీఎస్ కార్యాలయంలో అందచేయాలని సూచించారు.

శోభాయమానంగా కలశ యాత్ర

పొన్నూరుటౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సాక్షి భావనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో గాయత్రీ పరివార్ పొన్నూరు శాఖ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలో మహిళలు గాయత్రీ కలశయాత్ర నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో దీపమహాయజ్ఞం నిర్వహించారు.

అసత్య ఆరోపణలు తగదు...

పొన్నూరుటౌన్, జనవరి25 (ఆంధ్రజ్యోతి): పోలీసులపై అసత్య ప్రచారం తగదని రూరల్ సీఐ వై కోటేశ్వరరావు శనివారం అన్నారు. పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ప్రైవేటు సెటిల్‌మెంట్లు జరుగుతున్నాయని సంబంధం లేని వ్యక్తులు ఫిర్యాదులు చేస్తున్నారని, ఆయా ఆరోపణలన్నీ అవాస్తవాలేనని స్పష్టం చేశారు. పచ్చలతాడిపర్రు గ్రామానికి చెందిన మహిళ పెట్టిన కేసులో గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో రాజీ కుదుర్చుకొని కేసు ఉపసంహరించుకుంటే పోలీసులకు ఏం సంబంధమని ప్రశ్నించారు. అసత్య ప్రచారాలు తగదని, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.



కలెక్టర్ నాగలక్ష్మి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యార్థినులు శ్రీలక్ష్మి, భావన

కృషి, పట్టుదల కలిగిన విద్యార్థిని శ్రీలక్ష్మి

● ప్రశంసాపత్రం అందజేసిన కలెక్టర్ నాగలక్ష్మి

పెదకాకాని, జనవరి 25(ఆంధ్రజ్యోతి): కృషి, పట్టుదల కలిగిన విద్యార్థిని శ్రీలక్ష్మి అని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ప్రశంసించారు. శనివారం కలెక్టరేట్‌లో శ్రీలక్ష్మికి ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ పెదకాకాని మండలం ఉప్పలపాడు జడ్పీ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న తాడిబోయిన శ్రీలక్ష్మి ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర్యదిన వేడుకల్లో పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా బీహార్, అనంతపూర్‌లో జరిగిన నేషనల్ ఫుట్‌బాల్ గేమ్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థిని భావనకు ప్రశంస

చేబ్రోలు, జనవరి25 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం గుంటూరు పరీక్షా భవనంలో జిల్లా స్థాయి స్లోగన్స్ రూపకల్పన పోటీలు నిర్వహించారు. 'ఓటరే దేశానికి రారాజు' అనే స్లోగన్ రూపొందించిన నారాకోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని ఎం భావనను కలెక్టర్ వీ.నాగలక్ష్మీ ప్రశంసలను అందుకుంది. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

27న వాలీబాల్ టోర్నమెంట్



టోర్నమెంట్ కరపత్రాలు విడుదల చేస్తున్న సుధాకర్

తెనాలి అర్బన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాలలో సోమవారం వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభిస్తామని కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ తెలిపారు. శనివారం కళాశాలలో టోర్నమెంట్ కరపత్రాలను ఆవిష్కరించారు. రెండు రోజుల పాటు జరిగే టోర్నమెంట్‌లో అండర్-17 బాలుర విభాగం క్రీడాకారులు పాల్గొనాలని, కళాశాల వ్యవస్థాపకుడు నన్నపనేని వెంకట్రావు స్మారకార్థం నిర్వహించే పోటీలలో విజేతలకు నగదు బహుమతులు అందిస్తామన్నారు. ఆసక్తిగల విద్యాసంస్థలు తమ విద్యార్థులను 94905 73851 నెంబరులో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్, గాంధీ, అశోక్ పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తే కఠిన చర్యలు

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హెచ్చరిక

పొన్నూరుటౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను మోసగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శనివారం ఒక ప్రకటనలో వ్యాపారులను హెచ్చరించారు. ధాన్యం అమ్మకాల సందర్భంలో తాము ఇబ్బంది పడుతున్నట్లు పలువురు రైతులు తన దృష్టికి తెచ్చారన్నారు. కొందరు మిల్లర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏజెన్సీ జీడీసీఎంఎస్‌లోని సిబ్బంది, రైతు సేవా కేంద్రంలోని సిబ్బందితో కుమ్మక్కై ధాన్యం కొనుగోలుకు ముందుకు రావడం లేదన్న విషయాన్ని రైతులు ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. వ్యాపారులు రైతుల వద్ద తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి అదే రైతు పేరుతో ప్రభుత్వానికి విక్రయిస్తున్నారన్నారు. ఇలా ట్రేడర్లు, సిబ్బంది కుమ్మక్కై రైతుకి మద్దతు ధర దక్కకుండా చేస్తున్నారన్నారు. రైతులకు దక్కాల్సిన లబ్ధి దళారులకు దక్కుతుంటే సహించబోమన్నారు. ఇప్పటికే ఈ ఘటనలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రైతులు కూడా దళారులకు సహకరించవద్దని ఎమ్మెల్యే కోరారు.

డ్రైవర్లు ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలి

● మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘవరావు



ప్రసంగిస్తున్న ఎంవీఐ టీ రాఘవరావు

పెదకాకాని, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘవరావు అన్నారు. శనివారం వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో గుంటూరు జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత మాసోత్సవాలు 2025లో భాగంగా జిల్లాలోని పలు కళాశాలల బస్సు డ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి గుంటూరు జిల్లా ఎంవీఐ కె.మల్లీశ్వరి, ఏ సంధ్య, జి.సౌజన్య, టి.రాఘవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లడుతూ యజమానులు డ్రైవర్లకు ప్రతి మూడునెలలకు ఒకసారి వైద్యపరీక్షలు చేయించాలని సూచించారు. రోడ్డుపైకి వచ్చే వాహనాలకు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత మనందరి బాధ్యతన్నారు. అనంతరం డ్రైవర్లచే రోడ్డు నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీ ట్రాన్స్‌పోర్ట్ కన్వీనర్ పి.వి.సురేంద్రమోహన్ కుమార్, ఎల్.విజయ్‌కుమార్, విద్యార్థులు, వీవీఐటీ రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలందక ఇబ్బందులు పడుతున్న రైతులు

● ములకా శివసాంబిరెడ్డి



సర్వే ద్వారా సమస్యలు తెలుసుకుంటున్న ములకా శివసాంబిరెడ్డి

తెనాలి రూరల్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): సొసైటీ భూములు సాగుచేసే రైతులకు బ్యాంకురుణాలు, ప్రభుత్వ పథకాలు అందడంలేదని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తెనాలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం గుడివాడలోని పేదల కాలనీలో సర్వే నిర్వహించి గ్రామస్తులు, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కౌలు రైతుకు సీసీఆర్‌సీ కార్డులుండాలని ప్రభుత్వం ఆదేశించిందని వాటిని పొందినవారికి సబ్సిడీతో పంట ఉత్పత్తులు, బ్యాంకుల ద్వారా రుణాలు పొందే అవకాశం కల్పించిందన్నారు. సీసీఆర్‌సీ కార్డులు పొందాలంటే పాస్‌పుస్తకం జిరాక్సు, ఆధార్ కార్డులతో సంప్రదిస్తేనే వాటిని పొందేలా ప్రభుత్వం నిర్ణయం ఉందన్నారు. హఫ్‌పేట సొసైటీలో గుడివాడ పేదల కాలనీవాసులకు 40ఎకరాల భూమి ఉండగా ప్రభుత్వం వారికి ఎటువంటి పట్టాలు, పాస్‌పుస్తకాలు అందించలేదని ఆక్షేపించారు. పేదకాలనీ వాసులకు 80 సెంట్ల శ్మశానవాటిక స్థలం కేటాయించగా అది ప్రస్తుతం నిండిపోయి ఇబ్బందులు తప్పడంలేదన్నారు. ఉపాధి హామీ కింద 470 జాబ్‌కార్డులున్నా 30-40 కుటుంబాల వరకే 100 రోజులు పనిదినాలు దొరకుతున్నాయన్నారు. గతంలో మనోహర్ రూ.25లక్షలతో వాటర్‌ట్యాంక్ నిర్మించినా నిరుపయోగంగా ఉందన్నారు. మద్దన సాంబశివరావు, జ్యోతుల కోటేశ్వరరావు, బాడి సుధాకర్, శేషయ్య, ఇస్మాయిల్, దేవసహాయం తదితరులు పాల్గొన్నారు

కాటూరి ఆర్ట్ గ్యాలరీలో అద్భుతమైన విగ్రహాలు

దళిత యూనివర్సిటీ వీసీ జి.కృపాచారి



అంబేద్కర్ విగ్రహాలను పరిశీలిస్తున్న వైస్ చాన్సలర్ కృపాచారి

తెనాలి అర్బన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కాటూరి ఆర్ట్ గ్యాలరీలో అద్భుతమైన విగ్రహాలు తయారుచేస్తున్నారని దళిత యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ గుజ్జరమూడి కృపాచారి చెప్పారు. రూరల్ మండలం కంచర్లపాలెంలో ఏర్పాటుచేసిన కాటూరి ఆర్ట్ గ్యాలరీని శనివారం సందర్శించారు. అంబేద్కర్ విగ్రహాలను వివిధ రకాలుగా రూపొందించడాన్ని తిలకించారు. ఫైబర్‌తో తయారుచేసిన ఏడు అడుగుల రాజ్యాంగ పుస్తకాన్ని, స్టీల్‌తో తయారుచేసిన 13 అడుగుల పెన్ను విగ్రహాల మధ్యలో ప్రదర్శించారు. ప్రొఫెసర్ రత్నాకర్, నాగార్జున యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ గంగాధరరావు, పలువురు గ్యాలరీలోని విగ్రహాలను పరిశీలించారు. శిల్పులు కాటూరి వెంటేశ్వరరావు, రవిచంద్ర, శ్రీహర్షలను అభినందించారు.

అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి



ర్యాలీ చేస్తున్న అధికారులు

పొన్నూరుటౌన్, జనవరి25 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని నియోజకవర్గ ఎన్నికల అధికారిణి టీవీ విజయలక్ష్మీ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ ఓటర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జియావుల్ హక్, ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో ప్రమాదవశాత్తు మహిళ మృతి



కంభంపాటి రమణి మృతదేహం

పెదకాకాని, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు మహిళ మృతి చెందిన సంఘటన ఆటోనగర్‌లో శనివారం చోటుచేసుకుంది. పెదకాకాని పోలీసుల కథనం ప్రకారం, గుంటూరు రెడ్డిపాలెం శివార్లలోని ఆదిత్యనగర్ రెండో లైనుకు చెందిన బోయపాటి వెంకటేష్ భార్య కంభంపాటి రమణి (26) ఆటోనగర్‌లోని దిండ్లు, పరుపులు తయారు చేసే ఒక కంపెనీలో పనిచేస్తుంటుంది. పని చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మిషన్‌లో పడ్డ ఆమెకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

విద్యార్థిని చితకబాదిన ఘటనపై విచారణకు ఆదేశం

● పాఠశాల గుర్తింపు రద్దుకు డీఈవో నోటీసులు

పెదకాకాని, జనవరి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటకృష్ణాపురం గ్రామంలో సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన సంఘటనపై డీఈవో సీవీ రేణుక స్పందించారు. శనివారం డీఈఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సంఘటనపై తక్షణం సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని విచారణ అధికారి పెదకాకాని ఎంఈఓ శంకర్‌రాజును ఆదేశించారు. బాలుడిని చితకబాదిన ఉపాధ్యాయురాలిని తొలగించారు. పాఠశాల గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేశారు.

పుస్తకావిష్కరణ

పొన్నూరుటౌన్, జనవరి25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీ సాక్షి భావనారాయణ స్వామి ఆలయంలో సంస్కృత కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాల వెంకట సీతరామాచార్యులు రచించిన 'జనన మరణాల గుట్టులు' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో తాండూరి జగన్నాథచార్యులు, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం నేత అనుముల పేర్రెడ్డి, పూర్వ విద్యార్థులు పరాశరం శేష కుమారి, మన్నవ అనసూయ దేవి, ఎన్వీ పద్మావతి, సీతామహాలక్ష్మీ, దావులూరి రాజేంద్ర ప్రసాద్, నాగలింగం హరిహర పంత్, కలపాల పరమేశ్వరరరావు, పిన్నమనేని గాంధీ, కొండవీటి సతీష్ బాబు, కొండవీటి బాస్కర్, నర్రా హరిబాబు, సూరా రామారావు, వెంకటేశ్వర యాదవ్, చెరుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రతిష్ఠారాధన ఉత్సవాలు

చేబ్రోలు, జనవరి25 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వేజెండ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ద్రాక్షావల్లి ప్రార్థన మందిర ప్రతిష్ఠారాధనోత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్, జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా హాజరయ్యారు. కార్యక్రమంలో కూచిపూడి రవిశేఖర్, కూటమి నేతలు పాల్గొన్నారు. అలాగే నారాకోడూరు గ్రామంలో తెలుగు బాప్టిస్టు సంఘం నూతన మందిర ప్రతిష్ఠ ఉత్సవాల్లోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

తెనాలి డీఎస్పీకి ఉత్తమ ప్రతిభ అవార్డు



అవార్డు అందుకుంటున్న డీఎస్పీ జనార్థనరావు

తెనాలి క్రైం, జనవరి 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని నాలుగు పోలీస్ డివిజన్‌లలోకెల్లా తెనాలి పోలీసు సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది కనబరిచిన ఉత్తమ ప్రతిభకుగాను శనివారం గుంటూరులో జరిగిన సమావేశంలో ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, తెనాలి డీఎస్పీ బి.జనార్థనరావుకి ఉత్తమ ప్రతిభ అవార్డును అందించారు. అవార్డు అందుకున్న డీఎస్పీ జనార్థనరావుకు సహచర అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.